AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY








epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

మంగళవారం 20, మే 2025 | సంపుటి : 15 సంచిక : 202 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్


## ప్రజల ప్రాణాలపై కూడా
# దృష్టి పెట్టరా

- ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

వివరాలు 2లో..



## ఆశ్రయమివ్వడానికి...భారత్
# ధర్మశాల కాదు

- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం

వివరాలు 2లో..

ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.



## హైడ్రాతో వీడిన
# కబ్జా చెర

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు

వివరాలు 2లో..

భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు.



## దేశానికి ఆదర్శం
# నల్లమల్ల

- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సీఎం రేవంత్

నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు.









వార్త 8లో

# డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి

- గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి
- కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు

ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు.

వార్త 8లో

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ– సీఎం ప్రసంగించారు.

# ఆపరేషన్ సింధూర్‌తో పాక్ కుయుక్తులు

- స్వర్ణ దేవాలయంపై దాడికి యత్నం
- తిప్పికొట్టిన భారత సైన్యం
- వీడియోలు విడుదల చేసిన ఆర్మీ



వార్త 8లో

# ఆశ్రయమివ్వడానికి...భారత్ ధర్మశాల కాదు

## శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయ మూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ పక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

# హైడ్రాతో వీడిన కబ్జా చెర

## డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత

## కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి వాగ్వాదం నెలకొంది. హైదర్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించారు. కూకట్‌పల్లి పరిధి హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌ను ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన 79 మంది బాధితులకు న్యాయం చేసింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 79 మంది బాధితులకు ఈ స్థలం చెందుతుందని హైకోర్టు తీర్పునిచ్చింది. అయినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో బాధితులంతా హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్లాట్‌లోని యజమానులను కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైదర్‌నగర్‌లో కూల్చివేతలు చేస్తోంది. దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి హైడ్రా పరిష్కారం చూపినట్లు తెలుస్తోంది. తొమ్మిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 79 మంది ప్లాట్ల ఓనర్లు హైడ్రాకు మద్దతు తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదర్‌నగర్‌లో ఈ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఓ ప్రైవేటు- వ్యక్తి ఈ ఆక్రమణలకు పాల్పడటంతో ఆ స్థలం యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. దాదాపు 20 ఏళ్లుగా బాధితులు పోరాటం చేస్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ భూమికి సంబంధించి ఎనిమిది నెలల క్రితమే తీర్పు వచ్చినప్పటికీ ప్రైవేటు వ్యక్తి ఖాళీ చేయకపోవడంతో హైడ్రా రంగ ప్రవేశం చేసి కూల్చివేతలు చేపట్టింది. హైదర్‌నగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో కూల్చివేతలు కొనసాగాయి. చుట్టూ షెడ్లను నిర్మించి అక్రమ పార్కింగ్ ఏర్పాటు- చేశారు. ఈ స్థలం అంతా కూడా హెచ్‌ఎమ్‌డీఏ లే అవుట్‌కు చెందినది. ఈ విషయాన్ని హైడ్రా నిర్ధారించింది. హైడ్రా చీఫ్ రంగనాథ్ ఇటీవల హైదర్‌నగర్‌లో ఆక్రమణలకు గురైన స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత హైడ్రా సిబ్బంది ఈరోజు నేరుగా కూల్చివేతలు చేపట్టింది. కూల్చివేతల సమయంలో ఈ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి హైడ్రా సిబ్బందిని అడ్డుకునేందుకు యత్నించాడు. అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. హైడ్రాకు సంబంధించిన వందలాది మంది సిబ్బందితో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జేసీబీల సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేబడుతోంది. ఇటీవల కాలంలో హైడ్రా పోలీస్‌స్టేషన్ ఓపెన్ చేసిన తర్వాత మరింత దూకుడు పెంచింది. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయనే దానిపై తమ దృష్టికి వస్తే ఫిర్యాదులను స్వీకరించి విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా చీఫ్ రంగనాథ్ చెబుతున్నారు. కూకట్‌పల్లి మండలం హైదర్‌నగర్ డివిజన్‌లోని సర్వే నెంబర్ 145లో 9 ఎకరాల 27 గుంటల స్థలంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ విస్తరించింది. ఇందులో మధ్యతరగతి ప్రజలు 79 మంది 2000 సంవత్సరంలో ప్లాట్లు- కొనుగోలు చేశారు. అనంతరం ఆ స్థలం తనదని శివ దుర్గాప్రసాద్ అనే వ్యక్తి మరి కొంతమందితో కలిసి ఆక్రమణకు పాల్పడ్డాడు. అనంతరం ప్లాట్ల యజమానులను స్థలంలోకి రాకుండా హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. దీంతో బాధితులందరూ కోర్టుకు వెళ్లి 2024 సెప్టెంబర్‌లో స్థలాలను దక్కించుకున్నారు. న్యాయస్థానం ప్లాట్ల యజమానులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయలేదు. బాధితులను లేఅవుట్‌లోకి రాకుండా అడ్డుకున్నారు. దీంతో వారంతా హైడ్రాకు ప్రజావాణిలో గోడును వెలిబుచ్చారు. ఈక్రమంలో హైడ్రా సోమవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టింది. దీంతో ఎ÷-లాట్ల యజమానులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

**అమ్రాబాద్, అక్షిత ప్రతినిధి :**

భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టు-కు కట్టేసి కొట్టారని.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారని ఆరోపించారు.

# ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా





## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు సిఎం రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**




అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

# దేశానికి ఆదర్శం నల్లమల్ల

## నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ

## గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు

## రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు

## ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం

## నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్

**అమ్రాబాద్, అక్షిత ప్రతినిధి :**

నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.







# బాల్య వివాహాన్ని అడ్డుకున్న సంబంధిత అధికారులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బాల్య వివాహాన్ని అడ్డుకున్న సంఘటన ఆదివారం నగరంలోని న్యూ శాయంపేటలో చోటు చేసుకుంది. బాల రక్షా భవన్ అధికారులు అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక కు తెలిపిన వివరాల ప్రకారం న్యూ శాయంపేటకు చెందిన మైనర్ బాలిక (16)ను నెక్కొండ మండలం కు చెందిన బాలుడు (17) కు ఇచ్చి వివాహం చేయడానికి నిశ్చయించుకొని ఆదివారం ఓ ఫంక్షన్ హాల్ లో సంబంధిత ఏర్పాట్లు జరుగుతున్న సందర్భంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఫోన్ కాల్ రాగా వెంటనే స్పందించిన హనుమకొండ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్, చైల్డ్ హెల్ప్ లైన్, సుబేదారి పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకొని బాల్య వివాహాన్ని అడ్డుకొని మైనర్ బాలికకు మైనర్ బాలుడికి,



ఇరువురి తల్లి తండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి బాల్య వివాహం చట్ట ప్రకారం నేరమని పద్దెనిమిది సంవత్సరాలు నిండిన బాలిక, 21 సంవత్సరాలు నిండిన బాలుడు పెళ్లి చేసుకొనుటకు అర్హులని, చట్టాన్ని ఉల్లంఘించిన వారికి బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం శిక్షార్హులని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెట్టి తాత్కాలిక పునరావాసం నిమిత్తం సఖి వన్ స్టాప్ సెంటర్ కు పంపించి, సోమవారం సదరు మైనర్ బాలిక బాలుడు వారి తల్లి తండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అనిల్ చంద్రరావు, సభ్యులు సుధాకర్,రాజేంద్ర ప్రసాద్, హైమావతి, దామోదర్, ఇన్స్పెక్టర్ పీ వెంకన్న డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత,ఓఆర్డబ్ల్యూ ఎం ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు

## అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద యువతి పెళ్లికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆర్థికంగా సాయం చేసి దాతృత్వం చాటుకున్నాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల కృష్ణ చెల్లెలు పుష్పలత అనే యువతికి పెళ్లి నిశ్చయమైంది. నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కందిమల్ల గోపాల్ రెడ్డి సహాయం చేసేందుకు ముందుకొచ్చాడు. శ్రీ సాయిరామ పంక్షన్ హాల్ రామన్నపేట లో జరిగిన వివాహంలో పాల్గొని పెళ్లి కుమార్తె పుష్పలత కు పుస్తే మెట్టెలు, పెళ్లి చీరను అందజేశారు. నిరుపేద కుటుంబానికి సహాయం చేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి ని పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శివ,నోముల స్వామి, చిప్పలపల్లి స్వామి, నోముల శివ,చిప్పలపల్లి ఉపేందర్,సుర్వి శివ, నోముల శంకర్,నోముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఆదుకుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు 3లక్షల 94 వేల 500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసారు. ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరు కోసం సహకారాలు అందించిన వరంగల్ ఎంపీ కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారికంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



సామాజిక చైతన్య స్ఫూర్తి,అట్టడుగు వర్గాల విద్యా ప్రదాత మ్యాదరి భాగ్య రెడ్డి వర్మ 137 వ, జయంతి మహో త్సవం ఈ నెల మే 22 గురువారం ఉదయం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ పరంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించనున్నారని ఈ కార్యక్రమమునకు జిల్లా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిదులు, దళిత సంఘాల నాయకులు, దళిత బంధవులు, వివిధ సంఘాల నాయకులు హాజరై మ్యాదరి భాగ్య రెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవం నిర్వహిస్తారని అధికారికంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి అందరికీ ఆహ్వానం పలుకుతున్నట్లు షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

# గుండేటి నరేందర్ అక్రమ అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్లు మాజీ శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్ తెలిపారు..గుండేటి నరేందర్ పై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం సరికాదు అన్నారు.బేషరతుగా గుండేటి నరేంద్ర కుమార్ ను విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు..రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఇదొక పన్నాగమని..ఇదే కాకుండా తూర్పు నియోజకవర్గం లో ఇలాంటి ఎస్సీ ఎస్టీ



కేసులను సృష్టించి పెట్టినవి ఇంతకు ముందు కూడా చాలా ఉన్నాయని..వాటికి కూడా అధికారులు స్పందించి ప్రత్యేక విచారణ జరపాలని నరేందర్ కోరారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (69) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కామారెడ్డి గూడెం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన నాగిడి మల్లారెడ్డి, తనకి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ కి హైదరాబాదుకి వెళ్లారని, ఆ సమయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయడం జరిగిందని, ఇంట్లో లేని కారణంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం కుదరదన్నారని, తనకు 1-30 గుంటల భూమి ఉందని, మళ్ళీ సర్వే చేసి, ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయగలరని మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు.మాణిక్యపురం గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన ఆర్. మమత, తనది నిరుపేద కుటుంబం అని, శిథిలావస్థలో గల పెంకుటింట్లో నివాసం ఉంటున్నానని, కావున ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇప్పించుట కొరకు దరఖాస్తు చేసియున్నారు. ఖిలాషాపూర్ గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన జట్టి వెంకటయ్య, తాను వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడని, తన 4.5 ఎకరాల వ్యవసాయ భూమికి దారి లేక ఇబ్బంది పడుతున్నానని, కాబట్టి ఈ సమస్యకు పరిష్కారం చూపగలరని ప్రార్థిస్తూ ఆర్జీ ద్వారా కోరారు. సాల్వాపూర్ గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన గీస పోశమ్మ, తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేసినారని, కానీ ఒక ఎకరం భూమి ఉందని పింఛను ఇవ్వలేదని, పింఛను మంజూరు చేయుట కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది.మరిగడి పరిధిలోని టాక్యతండా గ్రామం, జనగామ మండలానికి చెందిన రామావత్ శంకర్, తమ ఊరిలో మిషన్ భగీరథ (రక్షిత మంచినీటి సరఫరా) ద్వారా నీరు రావడం లేదని, ఎవరూ కూడా పట్టించుకోవడం లేదని, తమ తండాకు నీరు అందించుట గురించి దరఖాస్తును సమర్పించినారు.అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన





ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుగా నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నతుడు సుందరయ్య...!

## సుందరయ్య జీవితం-నేటి యువతకు ఆదర్శం...!!

## సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం దేశంలో అన్ని వర్గాల వారికి ఆదర్శమని... కమ్యూనిస్టుగా నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నతుడు సుందరయ్య... మోకు కనక రెడ్డి అన్నారు.సోమవారం సిపిఎం జనగామ పట్టణ కార్యాలయంలో సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని... వారి చిత్రపటానికి పూలమాల వేసి... ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికిముఖ్యఅతిథిగా కనకా రెడ్డి మాట్లాడుతూ... సుందరయ్య జీవితం ఒక కమ్యూనిస్టులకే కాకుండా... అన్ని రంగాల



ప్రజలకు ఆదర్శమని... ఆయన సమాజంలోని కుల వివక్షత... అంటరానితనం... చూసి చలించిపోయారన్నారు. అసమానతలను లేని... అంతరాలు లేని సమాజం కోసం... ఆయన విశేష కృషి చేశారన్నారు. ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైందని... పిల్లలు పుడితే... ఉద్యమానికి దేశానికి... సేవ చేయలేనని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. సుందర వెంకటరామిరెడ్డి పేరును... సుందరయ్యగా మార్చుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన అత్యంత నిరండంబర జీవితం గడిపారని... అందుకు ఉదాహరణ పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లేవారని... నేటి తరానికి ఆయన జీవితం ఎంతో ఆదర్శమని వారన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం తన ఇంటి నుంచి 15 ఏళ్ల వయసులోనే ప్రారంభించి నెల్లూరు జిల్లాకు ఆదర్శవంతంగా నిలిచారని... తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న... సమయంలో సుందరయ్య నిర్వహించిన పాత్ర చరిత్ర పుట్టల్లో నిలిచిపోతుందన్నారు. వారి స్ఫూర్తితో సిపిఎం శ్రేణులు పోరాటపటిమను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, నాయకులు సిద్దిరాల ఉపేందర్, అజ్మీరా సురేష్ నాయక్, మల్లేష్ రాజ్, మాదాసి సుధాకర్, ముష్పట్ల జయ, అంజమ్మ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత శిక్షణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజిన చౌదరి

**అడ్డగూడూరు అక్షిత, ప్రతినిధి :-**

విద్యార్థులకు ఉపాధి, నైపుణ్యాలను పెంచే లక్ష్యంతో యు ఎన్ ఎక్స్ టి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాల కార్యక్రమాన్ని సద్విగ చేసుకోవాలని అడ్డగూడూరు ప్రిన్సిపల్ విజిన చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజులపాటు ఆయా రంగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి 18 నుంచి 25 సంవత్సరాల లోపు విద్యార్థులు అర్హులన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు పొందేందుకు ఈ శిక్షణ దోహదం చేస్తుందన్నారు. ఆసక్తి కలవారు ఈనెల 30వ తేదీ లోపు 9704550275 అనే నెంబర్ కు తమ యొక్క వివరాలను పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు మీ సమీపంలో ఉన్న గురుకుల పాఠశాలను సంప్రదించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తుల సర్వే, మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో... అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్... ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 90 శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పూర్తయిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, మిగిలిన పెండింగ్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే పరిశీలన చేసిన దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ లో త్వరగా నమోదు చేయాలని, పైలట్ మండలాల కింద 12 గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ మార్కింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బేస్మెంట్ పూర్తైన వాటికి నగదు చెల్లింపుల్లో కూడా రాష్ట్ర స్థాయిలో జిల్లా ఉన్నత స్థానంలో ఉందన్నారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేసేందుకు గాను క్షుణ్ణంగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.అదే విధంగా జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతోందని, ఇంకా 20 శాతం ధాన్యం కొనుగోలు మిగిలి ఉందని, అందుకు సంబంధించి కొనుగోళ్లు మొత్తం పూర్త్యయే వరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.సన్న బియ్యం పంపిణీ కేంద్రాలను (రేషన్ దుకాణాలు, చౌక ధరల దుకాణాలను) తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు సందర్శించి, పర్యవేక్షించాలన్నారు.తాగునీటి సరఫరాలో వేసవి కార్యాచరణ ప్రణాళికను సక్రమంగా అమలు చేయాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ఎక్కడా కూడా మంచి నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని



సూచించారు. ఎరువుల దుకాణాలను తహసీల్దార్లు, ఏఈఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు సందర్శించి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, జిల్లాకు సరిపడా విత్తనాలు వచ్చాయని, విత్తనాల కొరత రాకుండా, నాణ్యమైన విత్తనాల క్రయవిక్రయాలు జరిగేలా చూడాలని, ప్రతి దుకాణంలో ధరల పట్టిక బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# రాష్ట్రాలపై స్వారీకే రాష్ట్రపతి లేఖ

**రాజ్యాంగపరమైన అనిశ్చిత పరిస్థితికి కారణమవుతున్న ఒక సుదీర్ఘ సమస్యపై అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన నిర్దేశం చేస్తే దాని అమలుకు చర్యలు తీసుకోవడం జరగాలి. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. గవర్నర్ల పాత్రపై సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు బదులు అలా తీర్పునిచ్చే అధికారం ఉందా లేదా తేల్చమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ద్వారా శరవేగంగా 14 ప్రశ్నలు సంధింపజేసింది. పేరుకు రాష్ట్రపతి రాసిందైనా ఈ వ్యవహారం మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే జరిగింది. రాజ్యాంగపరంగా కూడా భారత రాష్ట్రపతి అలంకార ప్రాయమైన అధినేత మాత్రమే. ఏప్రిల్ 8వ తేదీన గవర్నర్ల విషయమై సుప్రీంకోర్టు తీర్పు రాగా ఆ మరుసటి రోజునే కేంద్రం దానికి ఎలా విరుగుడు చేయాలనే మంతనాలు ప్రారంభించింది. అటార్నీ జనరల్ ఆర్.వెంకట రమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇంకా న్యాయశాఖ ప్రతినిధులతో విస్తారంగా చర్చలు సాగించారు.**



చివరకు మే ఏడవ తేదీ నాటికి రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు సమర్పించే ప్రశ్నావళి ప్రస్తావనను ఖరారు చేశారు. మొదట ఈ తీర్పుపై సమీక్ష కోరాలా లేక మరింత విస్తృత ధర్మాసనం కోరాలా అని తర్జనభర్జనలు జరిపారు. రాజ్యాంగం 143(1) అధికరణం కింద రాష్ట్రపతి పేరిట సలహా కోరడమే ఉపయోగకరమని నిర్ణయానికి వచ్చారు. ఎందుకంటే రాష్ట్రపతి కోరిన అంశాన్ని పరిశీలించడానికి ఐదుగురు సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేయటం పరిపాటి అయితే అసలు ఈ అంశంపై అభిప్రాయం చెప్పాలా వద్దా అని కూడా సుప్రీంకోర్టు తన నిర్ణయానికి తాను రావచ్చు. ఉదాహరణకు బాబ్రీ మసీదు/రామ జన్మభూమి వివాదంలో విధ్వంసం తర్వాత పి.వి.నరసింహారావు ప్రభుత్వం సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరింది. అయితే ఈ విషయంలో తాము అభిప్రాయం చెప్పగలిగింది లేదని, రాజకీయ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్ధారించింది.

### గత ఉదాహరణలు

1960లో సి జాబితాలోని రాష్ట్రాల ప్రతిపత్తిపై సూచనలు కోరింది కేంద్రం. పాకిస్తాన్‌తో ప్రాదేశిక భూభాగంపై ఒప్పందం చేసుకోవచ్చునన్న విషయం 1951లో సుప్రీంకోర్టు అభిప్రాయం కోరింది. 1978లో ఎమర్జెన్సీ తర్వాత ఆ అత్యాచార కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయవచ్చునా అన్న అంశంపై అభిప్రాయం కోరింది, వీటిపై చెప్పడం లేదా ఒకటి రెండుసార్లు నిరాకరించటం జరిగింది. రాజ్యాంగం 142 అధికరణం ప్రకారం సుప్రీంకోర్టు మాత్రమే అందులోని నిబంధనల అమలుకు చెల్లుబాటుపై తుది మాట చెప్పవలసి ఉంటుంది. రాజ్యాంగ మౌలిక స్వభావం అన్న తీర్పు తర్వాత ఇది మరింత బలపడింది. అదే సమయంలో 143(1) అధికరణం రాష్ట్రపతికి సుప్రీంకోర్టు అభిప్రాయం కోరే అధికారం ఇస్తుంది. కాకపోతే ప్రస్తుతం ద్రౌపది ముర్ము పంపిన ప్రస్తావన కేవలం రాజ్యాంగ నిబంధనల అనువర్తింపుకే కాక రాజకీయ సంఘర్షణకు కూడా రాజ్యాంగ ప్రతిష్టంభనకు కూడా దారితీసే ప్రమాదం ఉంది.తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన పది బిల్లులను అంతులేని జాప్యంతో అట్టి పెట్టుకోవడం సుప్రీంకోర్టు విచారించింది. తమ ముందుకు వచ్చిన బిల్లులపై మూడు మాసాలలోగా ఆమోదం లేదా నిరాకరణ చేయవలసి ఉంటుందని తేల్చి చెప్పింది. ఒకవేళ రాష్ట్రపతి పరిశీలనకు పంపేట్లయితే అప్పుడు కూడా మూడు మాసాల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని నిర్దేశించింది. దాంతో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఎలా ఆదేశాలిస్తుందని దీనిపై చాలామంది అభ్యంతరాలు లేవనెత్తారు. ఇప్పుడు రాష్ట్రపతి పంపిన 143(1) ప్రస్తావన కూడా అలాంటి ప్రశ్నలే ముందుకు తెచ్చింది. రాజ్యాంగం 200, అధికరణం గవర్నర్ పరిధిని చెప్తుంది. 21వ అధికరణం శాసనసభ ఆమోదించిన బిల్లుల అంగీకారం ముద్ర గురించి చెప్తుంది. ఇందుకు సంబంధించి మరి ఏ విధమైన నిర్దేశాలు లేనప్పుడు మూడు మాసాలలోనే పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఎలా చెప్తుందనేది ప్రశ్నల సారాంశం.

### పెత్తనానికి పగ్గాలు

వాస్తవానికి చాలా మంది వాదిస్తున్నట్టు ఇక్కడ సుప్రీంకోర్టు రాష్ట్రపతి లేదా గవర్నర్‌లను ఏం చేయాలో ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలో ఆదేశించలేదు. తమకు నచ్చిన నిర్ణయం తీసుకోవడానికి మూడు మాసాల వ్యవధి ఉండాలని మాత్రమే చెబుతున్నది. ఈ విధంగా చేయడం రాజ్యాంగ స్ఫూర్తిని నొక్కి వక్కాణించేదే కానీ అందుకు భిన్నంగా చెప్పింది కాదు. ఈ గడువు కూడా గతంలో ఇందిరా గాంధీ హయాంలో సర్కారియా కమిషన్, వాజ్‌పేయి హయాంలో పూంచ్ కమిషన్ లకు ఆధ్వర్యం వహించిన మాజీ న్యాయమూర్తులు చెప్పిందే. ఇంతకంటే సూటిగా గతంలో రెండు మూడు సందర్భాల్లో ఉన్న అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రపతి విధివిధానాలపై నిర్దేశాలు ఇచ్చాయి. 1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో రాష్ట్ర ప్రభుత్వాల రద్దు, రాష్ట్రపతి పాలన విధింపుకు సంబంధించి అప్పటివరకు జరిగిన ఏకపక్ష పోకడలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. మరణశిక్ష పడిన ఖైదీల క్షమాభిక్ష దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవడానికి కూడా నిర్ణీత గడువును సుప్రీంకోర్టు నిర్దేశించింది. ఆ తీర్పు తర్వాత అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ శరవేగంగా నిర్ణయాలు తీసుకోవటం మనం చూశాం. అప్పుడెప్పుడూ లేని అభ్యంతరం ఇప్పుడే ఎందుకు వచ్చినట్టు!ఈ ప్రస్తావన పంపడానికి ముందే ఉపరాష్ట్రపతి జగదీప్ కోర్టుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతిని తక్కువ చేయటంలా చిత్రించారు. ఆయన మాటలు కేంద్రం వైఖరికి ప్రతిధ్వనులేనని ఇప్పుడు స్పష్టం అవుతున్నది. మోడీ హయాంలో అనేక రాష్ట్రాలలో నియమితులైన గవర్నర్లు అత్యుత్సాహంతో ప్రత్యక్ష రాజకీయ పాత్ర పోషిస్తూ అపర సైంధవుల్లా బిజెపి యేతర ప్రభుత్వాలను ముప్పుతిప్పలు పెడుతున్నారు. కేరళలో ఆరిఫ్ మహ్మద్ ఖాన్, తమిళనాడులో ఆర్.ఎన్.రవి, తెలంగాణలో లోగడ తమిళి సై, బెంగాల్‌లో ఇదే జగదీప్ ధంకర్, త్రిపురలో తథాగత రారు వంటి గవర్నర్లు కేంద్రం ఏజంట్లుగా వ్యవహరించారు. అన్నిచోట్లా లెక్కలేనన్ని బిల్లులు కదలిక లేకుండా పడి ఉన్నాయి. కాంగ్రెస్ హయాంలోనూ గవర్నర్ల దుర్వినియోగం, ప్రభుత్వాల రద్దు జరిగినప్పటికీ మోడీ పాలనలో ఒక విధంగా అది పరాకాష్టకు చేరింది. ఎడతెగని ఈ సంఘర్షణకు సుప్రీంకోర్టు నిర్దేశం స్వస్తి పలుకుతుందని అందరూ ఆశించారు.

# చందానగర్ సర్కిల్‌లో బర్త్, డెత్ సర్టిఫికెట్ల భాగోతం

## పైసలు ఇస్తే అన్ని మారతాయి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పుట్టిన ప్రతి బిడ్డకు జనన, అదేవిధంగా మృతిచెందిన వారికి మరణ ధృవీకరణ పత్రం పొందడం ప్రజల ప్రాథమిక హక్కు. దాన్ని విధిగా నమోదు చేయడం ప్రభుత్వం బాధ్యత. ఎవరు పుట్టినా లేదా చనిపోయినా వాటిని తప్పనిసరిగా రికార్డుల్లో చేర్చాల్సిందే. భాగ్యనగరంలో ఈ బాధ్యతను జీహెచ్‌ఎంసీ పర్యవేక్షిస్తోంది. ఐతే ఈ జనన మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే అధికారం కలిగిన ఉప వైద్యాధికారుల నిర్లక్షమో లేక కాసుల కక్కుర్తో కానీ వారి కింద పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లకు సరెండర్అయిపోయారు. దింతో అవుట్ సోర్సింగ్ లో వచ్చి తిష్టవేసిన ఆపరేటర్లు తెగ రెచ్చిపోతున్నారు. వారి అవినీతి చర్యలతో బర్త్ %ఒ% డెత్ సర్టిఫికెట్ల జారీ మాంచి వ్యాపార వస్తువుగా మారింది.

### 'ఇన్స్టెంట్ అప్రూవల్' తో అవినీతికి చెక్

%జీహెచ్‌ఎంసీ పరిధిలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో గతంలో భారీ అవినీతి జరిగేది. ఈ క్రమంలో ఆ అవినీతిని చెక్ పెట్టాలన్న ఉద్దేశంతో 2022 ప్రారంభంలో 'ఇన్స్టెంట్ అప్రూవల్' విధానాన్ని తెరపైకి తీసుకువచ్చింది నాటి ప్రభుత్వం. నేటికి అదే పద్దతి అమలు అవుతుంది. దవాఖానల్లో జరిగే జననాలు, మరణాల వివరాలను ఆసుపత్రి సిబ్బంది అక్కడే జీహెచ్‌ఎంసీ సంబధిత ఆన్ లైన్ లో పొందుపరుస్తారు. వాటి ఆధారంగా సంబంధిత అధికారులు జనన, మరణాలను దృవీకరిస్తూ ఆన్ లైన్ లోనే ఆమోదిస్తారు. ఆ పత్రాలను అర్జీదారులు నేరుగా మీ సేవల నుండి ప్రింట్ తీసుకునే వెసులుబాటు ఉంటుంది. ఇక్కడ అర్జీదారుడికి జీహెచ్‌ఎంసీ సిబ్బంది మధ్య ఎలాంటి ప్రమేయం ఉండదు కాబట్టి అవినీతికి ఆస్కరం లేకుండా పోయింది. అప్పటి వరకు పెద్దమొత్తంలో అవినీతి సంపాదనకు అలవాటు పడిన ఆపరేటర్లు, వారి పై అధికారులు కొత్త దారులు వెతుకుతున్నారు.

### జనన మరణాల చట్టం 1969 ప్రకారం పేరు మార్పుకు అవకాశమే లేదు


జిహెచ్ఎంసి ప్రాథమికంగా జనన మరియు మరణాల నమోదు చట్టం 1969 మరియు తెలంగాణ జనన మరణాల నమోదు నియమావళి 1999 అనుసరించి ఒకసారి జనన మరణ దృవీకరణ పత్రం మంజూరయ్యాక ఆ పేరులో మార్పులు చేసే అధికారం ఎవరికి లేదు. ఆ పేరు మార్చుకోవాలంటే ఖచ్చితంగా ప్రభుత్వం ద్వారా గెజిట్ విడుదల చేసుకోవాల్సిందే. ఐతే ఆసుపత్రి సిబ్బంది తప్పిదాల వల్ల తల్లితండ్రుల పేర్లు ఇతర వివరాలలో తప్పులు దొరలితే మాత్రం వాటిని సవరించుకోడానికి అవకాశం కల్పించింది జీహెచ్‌ఎంసీ. అందుకోసం మీ సేవ సెంటర్లలో అర్జీ చేసుకోవాలి. పేరు మినహా మిగిలిన ఏం తప్పులు ఉన్నాయో వాటిని సవరించడానికి సంబంధిత ఆధారిత పత్రాలను జతపరచాలి. వాటిని ఆన్ లైన్ లోనే పరిశీలించి సంబంధిత అధికారులు ఆమోదం తెలిపాలి. దింతో తిరిగి మీ సేవలో మార్పు చెందిన పత్రాలను పొందవచ్చు. ఐతే ఈ చిన్న వెసులుబాటును తమ ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు అధికారులు ముఖ్యంగా ఆపరేటర్లు. మార్పులు చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను ఆమోదం తెలపకుండా రోజులు, వారాలు, నెలల తరబడి పెండింగులో ఉంచుతున్నారు. దీంతో అర్జీదారులు తమ బాధ విన్నవించుకోడానికి నేరుగా జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి వచ్చేస్తారు. దీంతో వాళ్లతో నేరుగా బేరం కుదుర్చుకుంటున్నారు కంప్యూటర్ ఆపరేటర్లు. బాధితుడి పరిస్థితి, అవసరాన్ని బట్టి వేల రూపాయలు దండుకొని పత్రాలు జారీ చేస్తున్నారు. తాము అడిగినంత డబ్బు ఇవ్వలేని వారి దరఖాస్తులను ఇష్ట రాజ్యాంగా తిరస్కరిస్తున్నారు.

### చందానగర్ సర్కిల్ లో ఏ మార్పు ఐనా సులువే

చందానగర్ సర్కిల్ జనన మరణ దృవీకరణ విభాగంలోని కంప్యూటర్ ఆపరేటర్ అవినీతిలో ఒక ఆకు ఎక్కువే చదివింది. జనన దృవీకరణ పత్రాల్లోని అసలు పేరు మినహా మిగిలిన తప్పులను మాత్రమే సవరించాల్సిన నిబంధనను తుంగలో తొక్కింది. తాను అడిగిన మొత్తం ఇస్తే ఏకంగా పేరునే మార్చేస్తోంది. వేల రూపాయలు దండుకోని 10 లేద 20 ఏళ్ల క్రితం మంజారైన పత్రాలలోని పేర్లను సైతం పూర్తిగా మార్చేస్తోంది. తాను అడిగినంత రొక్కం చెల్లించని వారి దరఖాస్తులను మాత్రం పెండింగ్ లో పెడుతుంది. తమ సర్టిఫికెట్ ఎందుకు రిజెక్ట్ చేశారొ, ఎందుకు పెండింగ్ లో ఉందో తెలియక కొందరు.. తమ పత్రాలు పొందడానికి కావలసిన వివరాలు తెలియక ఎందరో వృద్ధులు, బాలింతలు తమ పిల్లలతో చందానగర్ సర్కిల్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విషయమై సర్కిల్ మెడికల్ ఆఫీసర్ పలు మార్లు సదరు కంప్యూటర్ ఆపరేటర్ ని హెచ్చరించినా వారి మాటను కూడా బెఖాతరు చేస్తున్నారని సర్కిల్ ఆఫీస్ లోని తోటి ఉద్యోగులు గుస గుసగుసలాడుతున్నారు.

### దృవపత్రాల మార్పులో "లలిత" కళలు

శేరిలింగంపల్లి మండలం గోపినగర్ కి చెందిన అస్మ బేగం, షకీల్ పాషాలు 2023 మే 9వ తేదీన తమ కూతురు పేరును యూసనిరా యాస్నిరా ఫహీమ్ గా నమోదు చేయించారు. ఐతే తాజాగా రెండేళ్ల తర్వాత అంటే 2025 మే 14న ఆ పేరును ఇకర కైనాట్ గా మార్చేసారు. జిహెచ్ఎంసి జనన మరణాల యాక్ట్ లోని ఏ నిబంధన ప్రకారం ఈ పేరును మార్చారో వారికే తెలియాలి. ఇదిలా ఉంటే 2011 ఏప్రిల్ 27న సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం బాంబే కాలనీకి చెందిన షేక్ సలీమ్, ఫర్జాన భేగంలు తమ కూతురు నాజ్మీన్ న్ పేరిట బర్త్ సర్టిఫికెట్ ను చందానగర్ సర్కిల్లో తీసుకున్నారు. ఐతే 14 ఏళ్ల తర్వాత సదరు సర్టిఫికెట్ లోని తండ్రి పేరైన ఎండీ సలీంను షేక్ సలీంగా మారుస్తూ 2025 మే 14 న కొత్త సర్టిఫికేట్



జారీచేశారు. నిజానికి ఎండి ఉంటే మహమ్మద్ గా, ఎస్ కే ఉంటే షేక్ గా పూర్తి ఫామ్ లోకి మార్చుకోవచ్చు. కాని ఇక్కడ ఏకంగ ఇంటి పేరునే మార్చేసారు. ఇంకో విషయానికి వస్తే ఏకంగా ఒకే నమోదు పత్రానికి సంబంధించి బాధితులు 5 సార్లు దరఖాస్తు చేసుకోవడం విచిత్రం. అంటే ఇక్కడ నాలుగు సార్లు ఫైల్ రిజెక్ట్ అవ్వగా ఐదోసారి బేరం కుదిరినందుకు కొత్త సర్టిఫికెట్ జారీ అయిందని తేటతెల్లం అవుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే చందానగర్ సర్కిల్ లో దృవపత్రాల మార్పులు కోకొల్లలు. ఇక రొక్కం చెల్లించుకోలేక, తమ ధ్రువపత్రాల్లో మార్పులు చేర్పులు చేసుకోలేక అవస్థలు పడుతున్న వారి సంఖ్య వందల్లో ఉంది. రెండు దశాబ్దాల కింద జారీ చేసిన దృవపత్రాలలోని పేర్లను, ఇతర వివరాలను సునాయసంగా మార్చేస్తున్న సదరు ఆపరేటర్ పాకిస్తాన్, బంగ్లాదేశ్ ల నుంచి అక్రమంగ వచ్చిన వారికి ధ్రువపత్రాలను ఇవ్వలేదని గ్యారెంటీ ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాత డేట్ లోని పత్రాల్లో మార్పులు చేసి గుర్తుతెలియని వ్యక్తులకు కొత్తగా సర్టిఫికెట్లు జారీ చేసే అవకాశం లేకపోలేదు. ఇటీవల నార్సింగి మున్సిపాలిటీలో బంగ్లాదేశ్ యువకుడికి బర్త్ సర్టిఫికెట్ జారీ చేసిన విషయంలో అక్కడి ఔట్సోర్సింగ్ ఉద్యోగి సుధీర్ పై దేశద్రోహం కింద కేసు నమోదు చేశారు. చందానగర్ సర్కిల్లో కూడా సంవత్సరాల కిందటి పాత ధ్రువీకరణ పత్రాల్లోని పేర్లను మార్చేసి కొత్తగా జారీ చేసిన వాటిని పునః పరిశీలించి దేశ రక్షణ విషయంలోనూ దృష్టి సారించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



2023 లో Yusnira Fahim పేరుతో జారీ అయిన పత్రం

2025 లో Iqra Kainaat పేరుతో మారిన అదే పత్రం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఆసియా కప్ నుంచి భారత్ ఔట్?

**అక్షిత ప్రతినిధి :**

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బోర్డ్? ఆఫ్?? కంట్రోల్? ఫర్? క్రికెట్? ఇన్? ఇండియా- బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది ఆ వార్తలను ఖండించింది.కాగా, అంతకుముందు ఈ ఏడాది జరిగే ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు వెల్లడించాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు చెప్పాయి. ఇక, జూన్‌లో జరిగే మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా క్లారిటీ ఇచ్చారు."ఈరోజు ఉదయం నుంచి, ఆసియా కప్ మరియు ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో పాల్గొనకూడదని %దీజజ×% నిర్ణయించినట్లు కొన్ని వార్తల నివేదికలు మా దృష్టికి వచ్చాయి. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదు. %దీజజ×% తదుపరి %ూజజ% ఈవెంట్‌ల గురించి చర్చించలేదు లేదా అలాంటి చర్యలు తీసుకోలేదు. %ూజజ%కి ఏం లేఖ రాయడం గురించి కూడా చెప్పలేదు. ఈ దశలో, మా ప్రధాన దృష్టి ఐపీఎల్?, పురుషులు-మహిళల తదుపరి ఇంగ్లాండ్ సిరీస్‌లపై ఉంది." అని క్లారిటీ ఇచ్చారు. అంతకుముందు, జమ్ముకశ్మీర్?లోని పహల్గాం ఉగ్ర దాడిలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్‌ను ఏకాకిని చేయాలనే ఉద్దేశంతోనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ ఈవెంట్లకు ఉన్న స్పాన్సర్లలో ఎక్కువ మంది భారత్‌కు చెందిన వారే. కాగా, భారత్-పాకిస్థాన్? మధ్య మ్యాచ్? లేకుండా ఆసియా కప్ ఉంటే, దాన్ని ప్రసారం చేసేందుకు బ్రాడ్‌కాస్టర్లు కూడా అంత ఆసక్తి చూపించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో టీమ్?ఇండియా లేకుండా ఆసియా కప్ టోర్నీని నిర్వహించడం అనేది సరైన నిర్ణయం కాదని ఏసీసీ భావించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాల అభిప్రాయపడ్డట్లు వార్తలు వచ్చాయి.2023 ఆసియా కప్ ఎడిషన్‌పైనా భారత్-పాకిస్థాన్ సంబంధాలు ప్రభావం చూపిచాయి. ఆ ఎడిషన్?లో టోర్నీకి పాకిస్థాన్? ఆతిథ్యమిచ్చింది. ఆ దేశానికి వెళ్లేందుకు బీసీసీఐ ఒప్పుకోలేదు. దీంతో శ్రీలంక వేదికగా భారత్ మ్యాచ్‌లను ఏర్పాటు చేశారు. మామూలుగానే ఇండియా-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగట్లేదు. కేవలం ఐసీసీ టోర్నీల్లోనే ఆడుతున్నాయి. ఇప్పుడు ఆసియా కప్ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించిన నేపథ్యంలో టోర్నీని వాయిదా వేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.



# శ్రేయస్ అయ్యర్? అరుదైన ఘనత

**అక్షిత ప్రతినిధి :**

పంజాబ్? కింగ్స్ కెప్టెన్? శ్రేయస్ అయ్యర్? అరుదైన ఘనతను సాధించాడు. 3 ఫ్రాంచైజీలను ఐపీఎల్? ప్లేఆఫ్‌కు తీసుకెళ్లిన మొదటి కెప్టెన్‌గా శ్రేయస్ నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించి ప్లే ఆఫ్స్?కు చేరుకుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్?లో ఆడనుంది. పంజాబ్ చివరిసారిగా 2014లో ప్లేఆఫ్‌కు చేరి ఫైనల్‌లో తలపడింది. అయితే, టైటిల్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోయింది.పంజాబ్ కింగ్స్?కు మొదటిసారి నాయకత్వం వహిస్తున్న శ్రేయస్ అయ్యర్ జట్టును ప్లేఆఫ్స్?కు తీసుకెళ్లాడు. గతేడాది కేకేఆర్ తరఫున టైటిల్ గెలుచుకున్నాడు. 2020 సీజన్‌లో ముంబయి ఇండియన్స్?తో జరిగిన ఫైనల్‌తో సహా రెండు సందర్భాల్లో దిల్లీ క్యాపిటల్స్‌ను ప్లేఆఫ్‌కు తీసుకెళ్లాడు. ఈ ఏడాది మెగా వేలానికి ముందే శ్రేయస్ కేకేఆర్?ను విడిచిపెట్టాడు. గత సీజన్?లో కోల్?కతాకు టైటిల్‌కు వచ్చినప్పటికీ, తనకు తగిన క్రెడిట్ లభించలేదని శ్రేయస్ అన్నాడు. ఈ కారణం వల్ల ఐపీఎల్? 2025 మెగా వేలంలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వేలానికి ముందు పంజాబ్ కింగ్స్?కు ఆస్ట్రేలియా బ్యాటర్ రికీ పాంటింగ్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది. ఇదివరకే దిల్లీ కేపిటల్స్ తరపున వీరి మధ్య భాగస్వామ్య ఉండడం వల్ల అయ్యర్‌ను కెప్టెన్‌గా తీసుకోవడానికి రికీ పాంటింగ్ ఆసక్తి చూపించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్లకు శ్రేయస్‌ను కొనుగోలు చేసింది. దీంతో చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా శ్రేయస్ నిలిచాడు. ఈ సీజన్‌లోని ఇతర ఖరీదైన ఆటగాళ్ల కాకుండా, అయ్యర్ కెప్టెన్‌గా, బ్యాటర్?గా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. ఇప్పటివరకూ ఆడిన 12 మ్యాచ్‌ల్లో శ్రేయస్ 48.33 సగటుతో 435 పరుగులు చేశాడు. ఈ సీజన్?లో 174.70 స్ట్రైక్ రేట్‌తో 4 హాఫ్ సెంచరీలు చేసి నిలకడగా రాణిస్తున్నాడు.

# సెక్షన్‌తో కొడదాం..

## మార్కెట్ లాభనష్టాల్లో ఎల్‌టీసీజీ, ఎస్‌టీసీజీ పన్ను ఆదా చేసుకోండిలా ఆదాయ పన్ను చట్టంలోని రూల్స్ ఏం చెప్తున్నాయ్?

**అక్షిత ప్రతినిధి :**

క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ అనేది స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్ లేదా రియల్ ఎస్టేట్ తదితర పెట్టుబడుల నుంచి పొందిన లాభాలపై విధించేది. ఇందులో మళ్లీ లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ/దీర్ఘకాలిక మూలధన లాభాలు), షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎస్‌టీసీజీ/స్వల్పకాలిక మూలధన లాభాలు) పన్నులుంటాయి. అయితే మూలధన నష్టాలను వాడుకొని లాభాలపై ఈ పన్ను భారాన్ని తప్పించడానికి ఓ క్రమపద్ధతిలో, వివరణాత్మక ప్రక్రియను ఆదాయ పన్ను (ఐటీ) చట్టం-1961 కల్పిస్తున్నది. ఇది వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల పన్ను ఆదాకు ఓ చక్కని మార్గమేనని చెప్పుకోవచ్చు.మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఇక్కడ ఒడిదొడుకులు అత్యంత సహజం. అయితే కొన్ని పెట్టుబడుల్లో పురోగతి అనేదే కనిపించదు. అప్పుడు ఆశించిన స్థాయిలో రాబడులను అందించలేకపోతున్న ఆ పెట్టుబడులకు దూరంగా జరగడమే ఉత్తమం. ఇలాంటి తరుణంలో వ్యూహాత్మకంగా పన్నుల భారాన్ని తప్పించుకొనే మార్గాలున్నాయి. ఆదాయ పన్ను (ఐటీ) చట్టం-1961లోని సెక్షన్ 112ఏ, సెక్షన్ 50ఏఏ వంటి పలు సెక్షన్లు ఇందుకు దోహదం చేస్తున్నాయి. వీటి ప్రకారం ఇతర పెట్టుబడుల నుంచి పొందిన లాభాలపై చెల్లించాల్సిన లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ) లేదా షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎస్‌టీసీజీ) పన్నుల నుంచి ఆయా పెట్టుబడులపై వచ్చిన నష్టాల ద్వారా పూర్తిగా మినహాయింపు లేదా తగ్గింపును పొందవచ్చు. దీన్నే ట్యాక్స్-లాస్ హార్వెస్టింగ్ అంటారు. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం.

### ఇదీ సంగతి..

ఉదాహరణకు.. ఏ, బీ అనే ఓ రెండు కంపెనీల్లో లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.2 లక్షలతో మీరు కొన్ని షేర్లను కొన్నారు. కొంతకాలం తర్వాత ఏ కంపెనీ షేర్లను రూ.1.20 లక్షలకు అమ్మేశారు. దీంతో మీకు రూ.20,000 స్వల్పకాలిక మూలధన లాభం వచ్చింది. అలాగే బీ కంపెనీ షేర్లనూ అమ్మేశారు. కానీ అందుకు మీకు రూ.80,000 మాత్రమే వచ్చాయి. ఇక్కడ రూ.20,000 నష్టపోయారు.అప్పుడు ఏ కంపెనీ షేర్ల అమ్మకం ద్వారా వచ్చిన రూ.20,000 లాభాన్ని.. బీ కంపెనీ షేర్ల విక్రయం ద్వారా వాటిల్లిన రూ.20,000 నష్టంతో సర్దుబాటు చేసుకోవచ్చు. దీనివల్ల మీరు పొందిన స్వల్పకాలిక మూలధన లాభంపై ఎస్‌టీసీజీ ట్యాక్స్‌ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. తద్వారా రూ.4,000 (రూ.20,000లలో 20 శాతం) ఆదా చేసుకున్నట్టవుతుంది. ఒకవేళ దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను వర్తించినట్టైతే రూ.2,500 (రూ.20,000లలో 12.5 శాతం) ఆదా చేసుకున్నట్టు చెప్పుకోవచ్చు.

### ఎల్‌టీసీజీ

స్టాక్ మార్కెట్ నమోదిత షేర్లు, ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడుల ద్వారా ఏడాదిలోపు లాభాలను పొందినట్టైతే స్వల్పకాలిక మూలధన లాభం (ఎస్‌టీసీజీ)గా పరిగణిస్తారు. దీనికిగాను లాభాల్లో 20 శాతాన్ని పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది.స్టాక్ మార్కెట్ నమోదిత షేర్లు, ఈక్విటీయేతర ఆస్తుల్లో (భూములు, భవనాలు, నగలు, క్రిప్టోకరెన్సీల వంటివి) పెట్టుబడుల ద్వారా ఏడాది తర్వాత లాభాలను అందుకున్నట్టైతే దీర్ఘకాలిక మూలధన లాభం (ఎల్‌టీసీజీ)గా పరిగణిస్తారు. దీనికిగాను లాభాల్లో 12.5 శాతాన్ని పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది.

### గుర్తుంచుకోండి..

మార్కెట్ ఒడిదొడుకులు పెట్టుబడులపై ఓ నిర్ణయం తీసుకునేటప్పుడు దాన్ని లోతుగా అధ్యయనం చేసిగానీ తీసుకోవద్దు. ఎందుకంటే మార్కెట్‌లో ఒడిదొడుకులు సహజం. అప్ అండ్ డౌన్స్‌కు భయపడితే అది తొందరపాటు నిర్ణయాలకు దారితీసే ప్రమాదమున్నది. దానివల్ల నష్టాలు ఎదురుకావచ్చు. కాబట్టి పెట్టుబడుల ఉపసంహరణకు ముందు మీకు వాటిల్లుతున్న నష్టాలకు గల కారణాలను విశ్లేషించండి. తాత్కాలికమేనని భావిస్తే పెట్టుబడులను కొనసాగించడమే తెలివైన పని. బలమైన కారణం ఉండి ఇకపైనా సదరు పెట్టుబడి వృథానేనని అనుకుంటే దాన్ని వదిలించుకోండి.

### పోర్ట్‌ఫోలియో రీబ్యాలెన్స్

పోర్ట్‌ఫోలియో రీబ్యాలెన్సింగ్ అనేది ప్రతీ మదుపరికి చాలాచాలా ముఖ్యం. ఒకే రకమైన పెట్టుబడులకు ప్రాధాన్యం ఇవ్వకుండా వైవిధ్యం కనబరిస్తే మీ ఇన్వెస్ట్‌మెంట్స్ పోర్ట్‌ఫోలియో సమతూకంగా ఉంటుంది. ఆర్థిక లక్ష్యాల సాధనకు కూడా అనువుగా ఉంటుంది. కొన్ని పెట్టుబడులు స్వల్పకాలానికి, మరికొన్ని పెట్టుబడులు దీర్ఘకాలానికి సరిపోయేలా ఉంటాయి. ఈ విచక్షణను గుర్తెరిగి ముందుకెళ్తే ఆకర్షణీయ లాభాలను సొంతం చేసుకోవచ్చు.


### లాంగ్-టర్మ్ వర్సెస్ షార్ట్-టర్మ్

స్వల్పకాలిక మూలధన నష్టాలను స్వల్పకాలిక, దీర్ఘకాలిక మూలధన లాభాలతో సర్దుబాటు చేసుకోవచ్చు. కానీ దీర్ఘకాలిక మూలధన నష్టాలను దీర్ఘకాలిక మూలధన లాభాలతోనే సర్దుబాటు చేసుకోగలం.

### మూలధన నష్టాలు

ఒక సంవత్సరంలో మీ మూలధన లాభాలను మించి మీ మూలధన నష్టాలు ఉన్నట్టైతే ఆ నష్టాలను వచ్చే ఎనిమిదేండ్లదాకా ఏటేటా మీ వార్షిక మూలధన లాభాలతో సర్దుబాటు చేసుకుంటూపోవచ్చు. ఫలితంగా పన్ను భారం నుంచి ఉపశమనం పొందవచ్చు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## ఆటుపోట్లకు ఆస్కారం

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులు చోటుచేసుకుంటున్నాయి. దేశ, విదేశీ పరిణామాలు మదుపరులను అమ్మకాలు-కొనుగోళ్ల మధ్య ఊగిసలాటకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే గత వారం స్టాక్ మార్కెట్లు పడుతూ..లేస్తూ.. కొనసాగాయి. అయినప్పటికీ అంతిమంగా లాభాలనే అందుకోగలిగాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 2,876.12 పాయింట్లు లేదా 3.61 శాతం ఎగబాకి 82,330.59 వద్ద స్థిరపడింది.నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 1,011.80 పాయింట్లు లేదా 4.21 శాతం ఎగిసి 25,019.80 దగ్గర ముగిసింది. దీంతో ఈ వారం కూడా సూచీలు ఆటుపోట్లకు లోనుకావచ్చన్న అంచనాలైతే గట్టిగా వినిపిస్తున్నాయి. మరోవైపు దేశ జీడీపీ గణాంకాలు విడుదల కావాల్సి ఉన్నది. ఇవి కూడా ట్రేడింగ్‌ను ప్రభావితం చేస్తాయనడంలో సందేహం లేదు. భారత్-పాకిస్థాన్ వ్యవహారాలు, అమెరికా-చైనా ట్రేడ్ డీల్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి అంశాలకు సంబంధించిన అప్‌డేట్స్ సైతం కీలకం కానున్నాయి.అలాగే ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) పెట్టుబడులు, ముడి చమురు ధరలు దేశీయ మార్కెట్లను ప్రభావితం చేస్తాయి. ఇక అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,700 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,400 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,400-25,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.



# వ్యాపారవేత్త ప్లెజంట్ వాలీలో అనుమానాస్పద మృతి

**అక్షిత న్యూస్ / పేట్ బషీరాబాద్ :**



కుత్బుల్లాపూర్ శివారులోని ఎన్‌సిఎల్ కాలనీలో ఉన్న ప్లెజంట్ వాలీ అపార్ట్‌మెంట్‌లో సోమవారం ఉదయం ఒక వ్యాపారవేత్త అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడిని పీ.వి. రామ్మోహన్ రావు ( 60 )గా గుర్తించారు. ఆయన ఫ్లాట్ నంబర్ 301లో ఒంటరిగా నివసిస్తున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, ప్రతి రోజు మాదిరిగానే అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ జె. సూర్య ఇంటి తలుపు తట్టిన సమయంలో లోపల నుంచి తీవ్రమైన దుర్వాసన రావడం గమనించారు. వెంటనే అపార్ట్‌మెంట్ సభ్యుడు వేణును సమాచారం ఇచ్చి, ఇద్దరూ కలిసి అప్రమత్తంగా లోపలికి వెళ్లారు. అక్కడ రామ్మోహన్ రావు అచేతన స్థితిలో పడి ఉన్నట్లు కనిపించింది. వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించగా, వచ్చిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు ధృవీకరించారు. అయితే మృతుడి నోటి నుంచి తెల్లని నురుగు రావడం, రెండు చేతులు గట్టిగా ముడుచుకుని ఉండటం వలన ఇది సహజ మృతికి వ్యతిరేకంగా ఉండే సూచనలుగా భావిస్తున్నారు. దీంతో ఇది అనుమానాస్పద మృతిగా భావించి కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మృతుడికి షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలున్నాయని, ఇన్‌సులిన్‌ను నిత్యం వినియోగిస్తూ ఉండేవారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. అయితే, ఏదైనా ఇతర కారణం ఉందా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి బావమరిది ఎం. రమేష్ పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి నిజాలు వెలుగులోకి రావాల్సి ఉండగా, ఫారెన్సిక్ నివేదిక కోసం పోలీసులు వేచి చూస్తున్నారు.

# బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని ఆదేశించిన మున్సిపల్ కమిషనర్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మున్సిపల్ పట్టణంలో వార్డుల పర్యటనలో భాగంగా జనగామ- సిద్దిపేట రహదారి రోడ్డు వెడల్పు పనిలో భాగంగా గాంధీ చౌరస్తా యందు నిర్మాణంలో ఉన్నటువంటి బ్రిడ్జి పనులను సోమవారం అధికారులు పర్యవేక్షించడం జరిగింది. ఇందులో భాగంగా సంబంధిత కాంట్రాక్టర్ కు రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. అలాగే మొన్న కురిసిన వానలకు సంబంధించి ఏర్పడ్డ పరిస్థితులను, ప్రజల ఇబ్బందులను తెలుసుకుని డీ వాటరింగ్ పంపు ఏర్పాటు చేసి నిలిచిన నీటిని తీసివేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు , ప్రజలు , కాంట్రాక్టర్ పాల్గొనడం జరిగింది.

# సైదమ్మ ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెంకు చెందిన సత్తి సైదమ్మ ఇటీవల గుండెపోటు కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది గుండె కు స్టంట్ చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కుర్రి హస్సేన్ యాకయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు

## హుజూర్ నగర్,సీఐ చరమంద రాజు

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి:**

రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు నకిలీ విత్తనాల విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తామని హుజూర్నగర్ సీఐ చరమంద రాజు హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలపు సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యలుగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని, అలాంటి కంపెనీలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే, చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన తయారీదారులు రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదన్నారు. త్వరలో మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నామని, ప్రతి విత్తన కేంద్రాన్ని సరిచూడనున్నామని ఆయన తెలిపారు. ప్రతి వరి విత్తన రకం పై వ్యవసాయాధికారులతో సర్టిఫికేషన్ తప్పనిసరని, వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన స్టాక్ లు, లాట్ లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్ లు తదితర వాటిని పరిశీలించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో గరిడేపల్లి వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎస్సై చలికంటి నరేష్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# హైడ్రా చూపు మియాపూర్ వైపు కూల్చివేతలు షురూ..

## ..70 ప్లాట్ల యజమానుల ఫిర్యాదుకి స్పందన

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైటెక్ నగర పరిధిలోని మియాపూర్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల పై బాధితుల పిర్యాదు మేరకు స్పందించిన హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. హెచ్ఎండీఏ లేఅవుట్లోని అక్రమ నిర్మాణాలను అధికారులు తొలగించారు. ఈ కూల్చివేతలు భారీగా పోలీసుల బందోబస్తు మధ్య కొనసాగాయి. మియాపూర్ లో హైదర్ నగర్ లో సోమవారం ఉదయం నుంచి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. తప్పుడు పత్రాలతో తమ భూమి కబ్జా చేశారని ఇటీవల 70 మంది ప్లాట్ల యజమానులు ఫిర్యాదు చేశారు. దీంతో, రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. హెచ్ఎండీఏ లేఅవుట్లోని అక్రమ నిర్మాణాలను అధికారులు తొలగించారు. హైకోర్టు ఆదేశాలతోనే అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నట్టు హైడ్రా అధికారులు తెలిపారు. ఇక, కబ్జాదారుల నుంచి భూములు విడిపించడంపై ప్లాట్ల యజమానులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ చైతన్య యాజమాన్యంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దాదాపు 2 సంవత్సరాల నుండి యదేచ్ఛగా పేద మధ్యతరగతి విద్యార్థుల నుండి లక్షల రూపాయల ఫీజును వసూలు చేస్తూ శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల చేర్యాలలో నడుస్తుంటే కనీసం విద్యాశాఖ అధికారులు రెండు సంవత్సరాల నుండి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి కి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి చేర్యాల ప్రాంతంలో శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల యదేచ్ఛగా నడుస్తుంటే విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని, స్థానిక ఎంఈఓ అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో చైతన్య పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని, యదేచ్ఛగా గతంలో మూసివేసిన పాఠశాల పేరు మీద పాఠశాల నడిపిస్తుంటే విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అదేవిధంగా మొన్నటి పదవ తరగతి పరీక్షలకు శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల, విద్యార్థులను శుభోదయం పాఠశాల పేరు మీద హాల్ టికెట్లు జారీ చేసి బోర్డ్ ఎగ్జాంకు పంపించిందని ఇదంతా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే నడుస్తుందని ఏ లాంటి అనుమతులు లేకున్నా కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులపై, అదేవిధంగా పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి కి ఏఐఎస్ఎఫ్ గా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ దానిపై పూర్తి విచారణ జరిపించి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కె యాసిన్ జిల్లా నాయకులు గిరిక అభినయ్ తదితరులు ఉన్నారు.

# అమర జీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**



అమర జీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని పాలకీడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ..,.. నిరాడంబరుడు,నిస్వార్ధపరుడు, దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన కొనియాడారు. భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ, పేద ప్రజల పక్షాన,దళిత పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన గొప్ప యోధుడని కొనియాడారు. వ్యవసాయ కార్మిక సమస్యల కోసం వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి, వారి సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడి పరిష్కరించాడని ఆయన అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు తెచ్చుకున్నారని, ఆయన ఆశ సాధన కోసం ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మటేష్,నాయకులు గుర్రం ధన మూర్తి, ఎర్రడ్ల మల్లారెడ్డి, నన్నెపంగా రమేష్, మీసాల చంటి,పొదిల శేఖం పాల్గొన్నారు.

# చెరువులు నింపేందుకు ఫీడర్ ఛానెల్స్ ఏర్పాటు చేయాలి

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మట్టిమనిషి వేనేపల్లి వినతి



**మిర్యాలగూడ, మే 19 అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ ఎడమకాలువ కింద వున్న అన్ని చెరువులు, కు%శీ%టలకు ఏడమ కాలువ కింద ఉన్న మేజర్, మైనర్ కాలువల నుండి ఫీడర్ ఛానెల్స్ ఏర్పాటు చేసి అన్ని చెరువులకు ఎప్పుడంటే అప్పుడు నేరుగా సాగర్ నీళ్లతో ని%శీ%పు కోవడానికి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డికి సమర్పించిన లేఖలో కోరినట్టు తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు విలేఖరులతో సోమవారం మాట్లాడుతూ కోరారు. అక్కడక్కడ రైతులు ఎంతో శ్రమపడి కాల్వలు ఏర్పాటు చేసుకున్నారు. ఇతర తూముల నుంచి రైతుల పొలాలనుంచి వాళ్లకు వచ్చే నీళ్లను మళ్లి%శీ%చి,నానా కష్టాలు పడుతూ,కాలువలకు గండ్లు పెడుతూ, దొంగ తన%శీ%గానో బతిమిలాడు కొనో, అటు సాగర్ కాలువ ఉద్యోగులతోను ఇటు సాటి రైతుల తోను తిట్లు తింటూ కేసుల పాలవుతు గడుపుతున్నారు. అటు అధికారులు కాని ఇటు ప్రజా ప్రతి నిధులు కాని 60 ఏండ్ల పాలనలో పాలకులు ఏమి చేయలేక పోయారు. ఇది మన దౌర్భాగ్యం. పేరుకు చెరువులు వున్నా, సాగర్ నీళ్లు వస్తున్నా, చెరువుల- కుంటల కింది, భూములకు నీళ్లు అందడం లేదు. వేలాది బోర్లు వేశారు విద్యుత్ అందక బోర్లల్లో నీళ్లు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో సమైక్య సీమా%శీ%ద్ర పాలకులు రూ. 4,400కోట్లు ప్రపంచ బ్యాంక్ నుంచి అప్పుగా తెచ్చి పనులు సక్రమంగా చేయలేదన్నారు. గుత్తేదారులు బాగుపడ్డారన్నారు. ఆ డబ్బులతో టికెట్లు, ఓట్లు కొని నాయకులయ్యారన్నారు. ఆ తర్వాత వచ్చిన తెలంగాణ ఇంటి పార్టీ కూడా పదేళ్లు అలాగే గడిపింది. కాల్వలు పట్టించుకోలేదన్నారు. చొరవ తీసుకుని అధికారులతో చర్చించి సాగర్ ఆయకట్టు కింది అన్ని నియోజక వర్గాల్లోని అన్ని చెరువులు కుంటలు నింపటానికి వీలుగా సాగర్ ఎడమ కాలువ మేజర్, మైనర్ కాలువల నుండి ఫీడర్ ఛానల్స్ ఏర్పాటు చేసి చెరువులకు నీళ్లు వచ్చేలా యుద్ధ ప్రాతిపాదికనా వెంటనే చేయించగలరన్నారు. ఈ సారి ఎండలు బాగా వుండే అవకాశంవుంది చెరువుల్లో చేపలకు పశువులకు గ్రామాల్లో ప్రజలకు నీళ్లు దొరికేలా చూడాల్సిందిగా కోరారు. చెరువు కింద పొలాలకు కూడా నీళ్లు అందేలా చూడగలరన్నారు . పేరుకు చెరువులు వున్నా, సాగర్ నీళు వస్తున్నా, కాల్వ చివరి భూములకు నీళ్లు అందడం లేదన్నారు. పొలాలను బీళ్లుగా వదిలేయడమో లేదా నానా కష్టాలు పడి బోర్ల మీద ఆధార పడటమో చేస్తున్నారన్నారు. తక్షణమే స్పందించి చెరువులకు కుంటలకు తూములు ఏర్పాటు చేయాలన్నారు. ఆయకట్టు కింద 4 నియోజక వర్గాల్లో 30 ఏండ్లుగా కోదాడ- హుజూర్ నగర్ ఉత్తం కుమార్ అధీనంలో, 40 ఏండ్లుగా మిర్యాలగూడ, నాగార్జున సాగర్ రెండు జానారెడ్డి అధీనంలో వున్నాయని మరిచిపోవద్దన్నారు. ఈ 60 ఏండ్లలో 40 ఏండ్లు కాంగ్రెస్ పార్టీనే పరిపాలించిందని మరవొద్దన్నారు. మీరిద్దరు క్యాబినెట్ మంత్రులు అనికూడా మరవొద్దన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన బిజెపి నాయకులు

**డిండి / అక్షిత ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం డిండి మండలం కందుకూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి ధాన్యాన్ని పండిస్తే కొనే దిక్కు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. మండలంలో రైతులు పండించిన వరి ధాన్యం సుమారు 200 లారీల పైచిలుకు కొనుగోలు కేంద్రాలలో ఉండొచ్చని ఆయన అన్నారు. మంత్రులు ఎమ్మెల్యే అధికారులు పట్టించుకోని వెంటనే లారీలను పంపించి దాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మి రోజులు గడుస్తున్నా డబ్బులు చేతికి అందకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యాన్ని ఆసరా చేసుకొని వ్యాపారులు,మిల్లర్లు రైతులను నట్టేట ముంచుతున్నారు. తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు నష్టం చేస్తున్నారు. ధాన్యం మద్దతు ధర రూ. 2,320తో పాటు బోనస్ రూ. 500 కలిపి రైతులకు రూ. 2,820 దక్కాలి కానీ, మొన్నటివరకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 2,400 వరకు చెల్లించిన మిల్లర్లు ఇప్పుడు రూ. 2,200 మాత్రమే చెల్లిస్తున్నారు. అదేమిటని ప్రశ్నిస్తే మా ధర ఇంతే ఇష్టముంటే అమ్ము లేకుంటే లేదు' అని తెగేసి మిల్లర్లు చెప్తున్నారు. పోనీ,వ్యాపారుల వద్దకు వెళ్లకుండా,సర్కారుకే అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాల్లో అనేక ఇబ్బందులు నానా రకాల కొర్రీలతో రోజుల తరబడి తిప్పుకొంటున్నారు. సర్కారు పెట్టే కొర్రీలు,ఇబ్బందులు భరించలేక నష్టానికె అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ల కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలూ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ ఏ టీ కృష్ణ,బరపటి కొండల్, మేళ్ల సాయికుమార్, ముడి శ్రీకాంత్, రమేష్, వెంకటేశు, ప్రసాద్, భాస్కర్, వేణు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# అనసూయ ఇంటికి హనుమంతుడు.. మమ్మల్ని ఆశీర్వదించడానికే వచ్చాడు..

స్టార్ యాంకర్, సినీనటి అనసూయ భరద్వాజ్ ఇటీవల హైదరాబాద్‌లో ఓ లగ్జరీ ఇంట్లో గృహ ప్రవేశం చేసిన విషయం మనకు తెలిసిందే. ఈ సందర్భంగా భర్త, పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి కొత్తింట్లో దిగిన ఫొటోలని కూడా షేర్ చేసింది. ఇంట్లో శుభకార్యం కావడంతో అనసూయ పూర్తిగా భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. పూజలు, వ్రతంతో పాటు హోమాలు కూడా నిర్వహించారు. అయితే అనసూయ తాజాగా తన ఇన్‌స్టాలో మా ఇంటికి హనుమంతుడు వచ్చారు అని పేర్కొంది. తమ ఫ్యామిలీకి సంబంధించిన కొన్ని ఫొటోలు షేర్ చేస్తూ.. అనసూయ ఇలా రాసుకొచ్చింది. ఈ నెల 3వ తేదీన మేము మా కొత్త ఇంట్లో కొన్నిహోమాలు, పూజలు, శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం, మరకత లింగ రుద్రాభిషేకం జరుపుకున్నాం. చాలా కార్యాలు ఉండటం వల్ల మొదట హోమం మొదలుపెట్టే ముందు మా గురువు గారితో నేను చెప్పాను.. ఇంటికి 'సంజీవని' అనే పేరు పెట్టాలనుకుంటున్నాం గురువు గారని.. ఆయన ఒక 30 సెకన్లు అలా కళ్లు మూసుకొని ఆ తర్వాత 'శ్రీరామ సంజీవని' అని పెట్టు అన్నారు. నేను మా ఆయన చాలా ఆనందపడి చాలా బావుంది గురువు గారు సరే అండి అని.. వాస్తు పురుషులు, ఆయన ధర్మపత్ని పూజ చేయటాకిని అటు పక్కకి వెళ్లాము.. గురువు గారు హోమం కొనసాగించారు. ఒక 20 నిమిషాలు దాటిన తర్వాత ఇంతలో మా గురువు గారు వచ్చి తన ఫోన్ చూపించారు ఇలా అంటూ.. 'అనసూయ.. ఆంజనేయుడు వచ్చాడు' అని.. అంతే





# అమరావతికి ఆహ్వానం

శివ కంఠంనేని, ఎస్తర్, ధన్య బాలకృష్ణ, సుప్రిత, హరీష్ లీడ్‌రోల్స్ పోషిస్తున్న హారర్ థ్రిల్లర్ 'అమరావతికి ఆహ్వానం'. జివికె దర్శకుడు. కె.ఎస్.శంకరరావు, ఆర్.వెంకటేశ్వరరావు నిర్మాతలు. తెలుగు రాష్ట్రాల్లో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం రీసెంట్‌గా మధ్యప్రదేశ్ షెడ్యూల్‌ని కూడా కంప్లీట్ చేసుకుంది. హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం విజువల్ గ్రాండియర్‌గా ఉంటుందని దర్శకుడు చెప్పారు. కెమెరా: జె.ప్రకాకర్‌రెడ్డి, సంగీతం: పద్మనాభ భరద్వాజ్.



# స్వీటీ హారర్ కామెడీ?

'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన అనుష్క.. క్రిష్ 'ఘాటీ'తో మళ్లీ ఇన్నింగ్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న 'ఘాటీ'.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్‌ను కూడా ప్రకటించనున్నారు. మరోవైపు ఓ మలయాళ చిత్రంలో కూడా స్వీటీ నటిస్తున్నారు. ఆ సినిమా ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఇదిలావుంటే.. అనుష్క రీసెంట్‌గా ఓ దర్శకుడి కథకు ఓకే చెప్పారట. ఆ దర్శకుడెవరో కాదు.. హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించడంలో మాస్టర్‌గా పేరు గాంచిన సుందర్.సి. బెంజ్ మీడియా సంస్థతో కలిసి సుందర్.సి స్వీయ దర్శకత్వంలో ఈ సినిమాను నిర్మిస్తారట. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందే ఈ సినిమా.. హారర్ కామెడీ జానర్‌లోనే ఉంటుందట.





# నల్ల పాము నేపథ్యంలో ఫణి

దర్శకుడు వి.ఎన్ ఆదిత్య తెరకెక్కిస్తున్న థ్రిల్లర్ మూవీ 'ఫణి'. మీనాక్షి అనిపిండి ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో నిర్మిస్తున్నారు. ఒక నల్ల పాము ప్రధాన పాత్రగా రూపొందుతోన్న ఈ చిత్రంలో కేథరిన్ ట్రెసా, మహేశ్ శ్రీరామ్, నేహాకృష్ణ, తనికెళ్ల భరణి, కాశీ విశ్వనాథ్ కీలక పాత్రధారులు. ఆదివారం చిత్ర నిర్మాత మీనాక్షి అనిపిండి పుట్టినరోజు సందర్భంగా, శుభాకాంక్షలు చెబుతూ సినిమా అప్‌డేట్‌ని మేకర్స్ తెలిపారు. జూన్‌లో చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు వారు ప్రకటించారు. నిర్మాత మీనాక్షి అనిపిండి ఈ చిత్రానికి సంగీతం కూడా అందించడం విశేషం. ఆమె సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని వీఎన్ ఆదిత్య తెలిపారు. ఈ చిత్రానికి రచన: పద్మావతి మల్లాది, కెమెరా: బుజ్జి.కె, సాయికిరణ్ అయినంపూడి.

# ఆలయ రక్షణకై పోరాటం

బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ హీరోలుగా రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వంలో కె.కె.రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో ఆదివారం ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. పవిత్ర వారాహి ఆలయం చుట్టూ ఈ కథ నడుస్తుందని ట్రైలర్ చెబుతున్నది. ఆధ్యాత్మిక విశ్వాసాలు, స్వార్థ రాజకీయ వికృత చేష్టలు, ముగ్గురు స్నేహితుల గొప్ప స్నేహ బంధం, ఆలయాన్ని, దాని వారసత్వాన్నీ రక్షించేందుకు ఆ స్నేహితులు చేసే పోరాటం ఇవన్నీ ఈ ట్రైలర్‌లో కనిపిస్తున్నాయి. సినిమాపై ఆసక్తిని పెంచేలా ట్రైలర్ సాగింది. ఈ చిత్రానికి మాటలు: సత్యర్షి, తూమ్ వెంకట్, కెమెరా: హరి కె.వేందాంతం, సంగీతం: శ్రీచరణ్ పాకాల, సమర్పణ: డా.జయంతిలాల్ గడా, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

# ర్థిక సంవత్సరం 2025 ఎఫ్ వై 25 ను ప్రోత్సాహకరంగా ముగించిన ఐస్ మేక్..

## ..నాల్గవ త్రైమాసికం 4 లో 64% పెరుగుదల, ఎఫ్.వై 25లో ఆదాయం రూ. 480 కోట్లు

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి:

ఏకీకృత ఆర్థిక ఫలితాలు

| Q4 FY25 | REVENUE | EBITDA | EBITDA Margin | PAT | PAT Margin | EPS |
|---|---|---|---|---|---|---|
| | ₹180.82 cr. | ₹21.85 cr. | 12.08% | ₹11.66 cr. | 6.45% | ₹ 7.42 |

Consolidated Financial Highlights: (₹ in Cr. except EPS)

| Performance Highlights | Q1 FY25 | Q2 FY25 | Q3 FY25 | Q4 FY24 | Q4 FY25 | FY24 | FY25 |
|---|---|---|---|---|---|---|---|
| REVENUE | 85.33 | 103.50 | 110.77 | 140.14 | 180.82 | 379.00 | 480.42 |
| EBITDA | 6.13 | 8.57 | 6.89 | 20.93 | 21.85 | 41.39 | 43.44 |
| PAT | 3.64 | 4.79 | 2.81 | 14.27 | 11.66 | 26.14 | 22.90 |
| EPS | 2.35 | 3.05 | 1.82 | 9.04 | 7.42 | 16.64 | 14.65 |



దాదాపు 50 కంటే ఎక్కువ వాణిజ్య మరియు పారిశ్రామిక శీతలీకరణ పరికరాల తయారీలో అగ్రగామిగా ఉన్న ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్, ఎన్ ఎస్ ఈ, ఐ మేక్, మార్చి 31, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు పూర్తి సంవత్సరానికి బలమైన ఆర్థిక ఫలితాలను నివేదించింది. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికానికి (%ు%4 ఎఫ్ వై 25), కంపెనీ తమ కార్యకలాపాల నుండి రూ. 180.82 కోట్ల ఏకీకృత ఆదాయాన్ని నివేదించింది, ఇది %ు%4 ఎఫ్ వై 24లో రూ. 140.14 కోట్ల నుండి సంవత్సరానికి 26.76% బలమైన పెరుగుదలను సూచిస్తుంది. ఇది గత త్రైమాసికం తో పోలిస్తే ఈ త్రైమాసికం లో 29.02% వృద్ధి నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో ఈ బి ఐ టి డి ఎ రూ. 21.85 కోట్లుగా ఉంది, గత సంవత్సరం ఇదే కాలంలో అది రూ. 20.93 కోట్లు.అయితే, అధిక ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఈ బి ఐ టి డి ఎ మార్జిన్ 14.93% నుండి 12.08%కి తగ్గింది. ఈ త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం (పి.ఎ.టి) రూ. 11.66 కోట్లు గా నిలిచింది. మార్చి 31, 2025 ( ఎఫ్. వై 25)తో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి, ఐస్ మేక్ రూ. 480.42 కోట్ల కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయాన్ని సాధించింది, ఇయర్ ఆన్ ఇయర్ 26.76% పెరుగుదల నమోదు చేసింది. డైరెక్టర్ల బోర్డు ఈక్విటీ షేరుకు రూ. 2.25 తుది డివిడెండ్‌ను సిఫార్సు చేసింది. ఇది రాబోయే ఏజిఎంలో వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుంది.ఎఫ్.వై 2025లో మేము బలమైన ఆదాయ వృద్ధిని సాధించి దాదాపు రూ. 480 కోట్లకు చేరుకున్నప్పటికీ, ఎఫ్ వై 25 మొదటి 9 నెలల్లో కొన్ని ఉత్పత్తి ఆర్డర్ నిర్వహణలో ఆలస్యం కారణంగా మేము మా అంతర్గత మైలురాయి రూ. 500 కోట్లను చేరుకోలేకపోయాము. ఇప్పటికే లెక్కించబడిన ఇన్‌పుట్ ఖర్చులు వంటివి లాభదాయకతను ప్రభావితం చేశాయి. ఈ ఎదురుదెబ్బలు ఉన్నప్పటికీ, మా కార్యకలాపాలు స్థిరంగా ఉన్నాయి. తుది డివిడెండ్ , దీర్ఘకాలిక వాటాదారుల విలువ మరియు స్థిరమైన వృద్ధికి మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అని చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ పటేల్ అన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి




నాంపల్లి, అక్షిత న్యూస్:

మండల కేంద్రంలో సోమవారం స్థానిక సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత సాయుధ రైతాంగం పోరాట సారధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించాడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టిన పుచ్చలపల్లి సుందరరామి రెడ్డి అసమానతలు లేని వర్గ రహిత సమాజం కోసం తన పేరు చివర ఉన్న రెడ్డి తొలగించుకు నీ సుందరయ్యగా సుప్రసిద్ధులు అయ్యారు. యావదస్తిని వ్యవసాయ కార్మికులు దళితుల కోసం పంచి పెట్టి ఆదర్శంగా నిలిచారు. భారతదేశ తొలి ప్రతిపక్ష నాయకుడిగా సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లేవారు. పిల్లలు ఉంటే స్వార్థం పెరుగుతుందని లీల సుందరయ్య ఆదర్శ దంపతులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని దేశంలోని శ్రామిక అనగారిన వర్గాలే తమ పిల్లలుగా ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన నిస్వార్ధ ఆదర్శ దంపతులు అని అన్నారు వారి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్క పార్టీ సభ్యుడు కార్యకర్త కృషి చేయాలని నేటి యువతరం రాజకీయ నాయకులు ఆయన ని ఆదర్శంగా తీసుకొవాలి అదే సుందరయ్యకి మనం ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, గడ్డం గురుమూర్తి గాదెపాక మధు, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలోపు చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని జెఎసి డిమాండ్

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా జేఏసీగా అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్ల ప్రభుత్వాలపై ప్రజలకు విశ్వాసం లేదని, ఇప్పటికైనా వెంటనే చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ చేర్యాల అఖిలపక్ష జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక చేర్యాలలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగుల్ల పరమేశ్వర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలోగా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ మినిస్టర్ను ఈ జేఏసీ కలిసిందని అదేవిధంగా అసెంబ్లీ సాక్షిగా చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రం పై చర్చ జరిగిన ఇప్పటికీ ప్రకటించకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా చేర్యాల ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అనంతరం మాజీ జడ్పిటిసిలు గిరికొండల్ రెడ్డి, కొమ్ము నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేర్యాల ప్రాంతం పై అవగాహనతో ఉందని కచ్చితంగా చేర్యాలను రెవెన్యూ డివిజంగా ప్రకటించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. దానికోసం త్వరలో ఎంపీ ని అదేవిధంగా వివిధ శాఖల మంత్రులను ఈ జెఎసి కలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూర్ణ ఆగం రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బిరన్న, సిపిఐ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరు భూమయ్య, రామగల నరేష్, నీలం సన్నీ, తుమ్మలపల్లి సంతోష్, రవి బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలలో జీవోల పేరుతో అక్రమ నిర్మాణాలు

.మేడ్చల్, అక్షిత బ్యూరో : దుండిగల్





దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తూ విచ్చలవిడిగా. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న మొద్దు నిద్రలో రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కొంత మంది రెవిన్యూ అధికారుల పనితీరు వలన అప్రతిష్టపాలవుతుంది,పాలనలో ప్రభుత్వం పలు పాత జి.ఓలను రద్దు చేస్తూ నిర్మాణాలు నిలిపిస్తున్న అవినీతి అధికారులు మాత్రం వాటిని ప్రోత్సహిస్తున్నారు మండల రెవిన్యూ కార్యాలయం పరిధిలోని సర్వే నెంబర్ 120.బోరం పేట్ లక్ష్మీ నగర్ కాలనీ లో ప్రభుత్వ స్థలంలో పాత జీవో 58,59 పేరుతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం 58,59 జి.ఓలు చెల్లవని మార్గదర్శకాలు జారీ చేసిన , అక్రమ నిర్మాణదారులు మాత్రం పాత జి.ఓలను అడ్డం పెట్టుకొని కొత్తగా నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు వాటిని ప్రోత్సహిస్తున్నారు,ప్రభుత్వ స్థలంలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు ఒక్కో రేటు అధికారులు కుదుర్చుకొని అక్రమ నిర్మాణదరులకు వత్తాసు పలుకుతున్నారు. విధి నిర్వాహణలో నిక్కచ్చిగా ఉంటూ అక్రమదారులను కూల్చివేయ్యాల్సిన రెవిన్యూ అధికారులు అమ్ముడుపోయి చర్యలకు వెనుకడుగు వేస్తున్నారు. బిఆర్ఎస్ భవన్ వెనక ప్రభుత్వ స్థలంలో 58 జీవో పేరుతో అక్రమనిర్మాణాలు సాగిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది,పాత జీవో లను అడ్డంపెట్టుకొని అక్రమనిర్మాణాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..

# అప్పయ్యపల్లి రైతులకు న్యాయం చేయాలి

మెడికల్ కళాశాల కోసం 19 సర్వే నెంబర్ రైతుల భూమి తీసుకొని..

పూర్తిగా అందని నష్టపరిహారం

90 లక్షల నుండి కోటి రూపాయల వరకు దోపిడిదారులకు డబ్బులు

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్

కొడంగల్, అక్షిత ప్రతినిధి:



కొడంగల్ మండలం అప్పయ్య పల్లి గ్రామంలో అభివృద్ధి పేరుతో మెడికల్ కళాశాల కోసం 19 సర్వే నంబర్ భూములు తీసుకొని ఇస్తామన్నా నష్టపరిహారం పూర్తిగా ఇవ్వకుండా, కొంతమంది అధికారులు,రాజకీయ నాయకులు కుమ్మక్కై ఎటువంటి భూములు లేని,రికార్డులో లేని కాంగ్రెస్ కార్యకర్తలకు 90 లక్షల నుండి కోటి రూపాయల వరకు దోపిడీదారులకు డబ్బులు ఇచ్చి నిజమైన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా పోలీసులను పెట్టి భూములు గుంజుకోవడం ప్రజా ప్రభుత్వమా,రైతు ప్రభుత్వమా?అని ప్రశ్నించిన 19 సర్వే నంబర్ రైతు,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ ఈ దోపిడీకి పాల్పడ్డ దొంగలను వెంటనే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఈ 19 సర్వే నంబర్ భూములు కోల్పోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం,ఉద్యోగాలు,ఇందిరమ్మ ఇల్లు, రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం లేనియెడల రైతులందరితో కలిసి ఇక్కడ జరిగిన దోపిడిని ప్రజల్లో ఎండ కడతామని హెచ్చరిస్తున్నా! ఈ ప్రాంతంలో ఉన్న మీడియా మిత్రులు,ఇంటెలిజెన్సీ ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని ముఖ్యమంత్రి,పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

# పుచ్చలపల్లికి నివాళులు

మిర్యాలగూడ, మే 19 అక్షిత ప్రతినిధి :



దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పీడిత ప్రజల ఆశాజ్యోతి, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారధి పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య విగ్రహానికి సోమవారం ఎంసిపిఐయు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి ఎఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి వస్కుల కిరణ్ పాల్గొన్నారు.

# మానవ తప్పిదం వల్లనే సైబర్ నేరాలు


చేర్యాల, అక్షిత ప్రతినిధి:



చేర్యాల మండల పరిధిలోని దానంపల్లి గ్రామాన్ని చేర్యాల ఎస్ఐ నిరేష్, ప్రొబిషనరీ ఎస్ఐ మమత సందర్శించి గ్రామ ప్రజలకు ట్రాఫిక్, సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇరువురు ఎస్ఐలు మాట్లాడుతూ వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు,హెల్మెట్, త్రిబుల్ రైడింగ్ లపై అవగాహన కల్పిస్తూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, మరియు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మానవ తప్పిదం వల్లనే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. కావున ప్రజలు ముఖ్యంగా యువకులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

రాయపర్తి అక్షిత ప్రతినిది



మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకుడు బీరెల్లి మహేందర్, మండల కేంద్రానికి చెందిన ఎండి ఇమాంబి, ఆరెగూడెం గ్రామానికి చెందిన ఇంగిలి మోహన్, గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాల స్వగృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ తల 50 కేజీల బియ్యం ఐదు కేజీల ఆయిల్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెండ్లి తదితరులు పాల్గొన్నారు.

# డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి

## గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి

## కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:

ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సె-టైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటు-న్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటు-న్న పెట్టు-బడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

# ఆపరేషన్ సింధూర్‌తో పాక్ కుయుక్తులు

## స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం

## తిప్పికొట్టిన భారత సైన్యం

## వీడియోలు విడుదల చేసిన ఆర్మీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిది

పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్థనామందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు- పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 20 మే 2025
పేజీలు : 8



## చెత్త తొలగింపు షురూ



వార్త 8లో

# ఫిర్యాదుల పరిష్కారానికి కృషి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభను జయప్రదం చేయండి

వార్త 8లో



## జిల్లా కలెక్టర్‌కు వీరనారీమణుల ఫిర్యాదు

వార్త 8లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వార్త 2లో

# మైనార్టీ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**నల్గొండ , అక్షిత ప్రతినిధి :**

మైనార్టీ విద్యాసంస్థల్లో 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ప్రవేశానికై అర్హులైన విద్యార్థులు దగ్గర్లోని మైనార్టీ విద్యాసంస్థలలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైనారిటీ విద్యాసంస్థలలో విద్యార్థుల ప్రవేశానికి అవగాహనకై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లాలో 13 మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, వీటిలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ఒక్కో ...మిగతా 2లో





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

వార్త 8లో

# ఫిర్యాదుల పరిష్కారానికి కృషి



## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్ర మంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సుమారు (97) మంది ఫిర్యాదుదారులు వారి పిర్యాదులను సమర్పించగా ,అందులో జిల్లా అధికారులకు సంబంధించి (44), రెవెన్యూ అంశాలకు సంబంధించి (53) ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా ఈ ఫిర్యాదులలో ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలకు సంబంధించినవి ఎక్కువగా ఉండగా, ఉద్యోగం, ఉపాధి, తదితర అంశాలు, భూములకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అయితే ఫిర్యాదుదారులు ప్రతి వారం పెరుగుతూ వస్తున్నందున జిల్లా అధికారులు ప్రత్యేకంగా ఈ అంశంపై శ్రద్ధ తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ వారంలో వచ్చిన ఫిర్యాదులు అదేవారం పరిష్కరించేందుకు కృషి చేస్తే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందని, ఆ విధంగా కింది స్థాయిలో సైతం అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుకు తెలియ జేయాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఎందుకు కాలేదో స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కొన్ని ఫిర్యాదులను అక్కడే పరిష్కరించగా, మరికొన్నింటికీ ఎండార్స్మెంట్ ఇస్తూ సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన్యా పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా నిర్దేశించిన సమయంలోగా లబ్ధిదారులకు అందించేలా చూడాలని కోరారు. భవిత కేంద్రాలలో సౌకర్యాలు, రాజీవ్ యువ వికాసం ,ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు , వేసవి తీవ్రత ఉన్నందున తాగునీరు, విద్యుత్తు, టిఎస్ ఐ పాస్,టి ప్రైడ్ అంశాలపై సమీక్షించారు. భవిత కేంద్రాల ప్రతిపాదనలన్నిటిని వెంటనే సమర్పించాలన్నారు. ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను స్వీకరించారు.

# నిజాలు నిగ్గు తేల్చి న్యాయాన్ని రక్షించండి

## వరంగల్ తూర్పు లో గుండా రాజకీయాలు స్వస్తి పలుకాలి కార్పొరేటర్ గుండెటీ నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఒక దుర్మార్గపు పాలన కొనసాగుతుందని దీనిని ఆసరాగా చేసుకుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను అభాసుపాలు చేస్తూ నిజమైన బాధితులకు నష్టం జరిగేలా తూర్పు నియోజకవర్గంలో రౌడీ పాలన సాగుతుందని 20 వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ అన్నాడు. తన డివిజన్ కు చెందిన ఓ మహిళ కొండా దంపతులతో ఇంతకాలం తాను అనుచర వర్గంగా ఉన్నానని కానీ పనులేము జరగడం లేదని, తను ఇకనుండి మీతో బస్వరాజు సారయ్య ఎమ్మెల్సీ తో పని చేస్తానని ఆర్థికంగా ఆదుకోవాలని కోరగా, పనులు చేయడంలో సహకరిస్తానని ఏదైనా కష్టం వస్తే ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తాను కానీ తక్షణం ఆర్థికంగా ఆదుకోవడం తన వల్ల కాదని చెప్పగా సదరు మహిళ తనకు తానే వెంబడి తెచ్చుకున్న కెమెరామెన్ తో ఫోటోలు తీస్తూ తనను బదనాం చేసే ప్రయత్నం చేసిందని దీని వెనుక ఏ దుష్టశక్తులు ఉన్నాయో తనకు తెలుసునని ఇటువంటి అబాండాల ద్వారా ఆరోపణలు చెడిన వారే వెల్లకిలా పడ్డారని రౌడీలతో తనను అణచలేరని అన్నారు. తన వ్యక్తిగత జీవితం రాజకీయ జీవితం రాజకీయాలకతీతంగా తనకు లభిస్తున్న మద్దతు తనకు అండగా ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీలకు తన వ్యక్తిత్వం పట్ల తన డివిజన్ ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, ఇప్పటికైనా అధికారులు నిజనిర్ధారణ చేసి న్యాయాన్ని నెగ్గు తేల్చాలని సదరు ఫోటోగ్రాఫర్ మహిళ ఏ ఉద్దేశంతో ఈ రకమైన ఆరోపణలు చేసింది దీని వెనుక ఎవరున్నారనే విషయాన్ని విచారించి గతంలో కూడా కార్పొరేటర్లు సామాన్య పౌరుల పైన పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసులపై న్యాయవిచారణ చేసి నిజాన్ని నెగ్గు తేల్చాలని గుండేటి నరేందర్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.



# మైనార్టీ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తులు



(మొదటి పేజీ తరువాయి)

తరగతిలో సుమారు 60 వరకు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులతో ఈ ఖాళీ సీట్లను భర్తీ చేయడం జరుగుతుందశని, ప్రవేశ ప్రక్రియ ఇదివరకే పూర్తయినప్పటికీ ,ఖాళీలు ఉన్నందున ముందుగా వచ్చిన వారికి ముందుగా సీట్లు ఇచ్చే పద్ధతిని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ మైనార్టీ విద్యా సంస్థలలో సీటు సాధించిన విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను, ప్రత్యేకించి వసతి, భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లాలో (6) మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, వాటిలో మూడు బాలురకు, మూడు బాలికలకు ఉన్నాయని, ఆయా తరగతులలో ప్రవేశం కోసం విద్యార్థులు ఆధార్ కార్డ్,స్టడీ సర్టిఫికెట్, కండక్ట్ సర్టిఫికెట్,రికార్డ్ షీట్ లేదా టిసిని జత చేయాలని,అలాగే తల్లిదండ్రుల ఆదాయం ,కులం ధ్రువపత్రాలు జత చేయాలని చెప్పారు .జూన్ 12 లోపు మైనారిటీ పాఠశాలల్లో ప్రవేశం పొందే విధంగా అవసరమైన వారు దగ్గరలోని మైనార్టీ పాఠశాల ను సంప్రదించాలన్నారు. ఇదివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోనప్పటికి, సీట్లు ఉంటే ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల దగ్గర్లో ఉన్న మైనార్టీ పాఠశాలలో లేదా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ సెల్ నెంబర్ 7331170877 ను సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి ,చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మైనార్టీ విద్యాసంస్థల జిల్లా అధికారి విజయేందర్ రెడ్డి, ఆర్ సి ఓ విష్ణు ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్షిత బ్యూరో:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం దుగ్గొండి మండలం లోని రేకంపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు నిర్మించుకుంటున్న రంపిసా అశ్వినీ, రంపిసా కళావతి లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. లబ్ధిదారుల ఖాతాలో బేస్మెంట్కు లక్ష, రూఫ్ లెవల్ బిల్లు మొత్తం 2 లక్షలు రూపాయలు జమచేయడం జరిగిందని, నిర్మాణం పూర్తి కాగానే మిగతా రూ 3 లక్షలు జమ చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నుండి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అయినందుకు లబ్ధిదారులుసంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్, ఎంపిడిఓ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 74 అడుగుల గరుడ ఆంజనేయ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం అందరూ ఆహ్వానితులే....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణలోనే మొట్టమొదటి అతి పెద్దదైన 74 అడుగుల గరుడ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవంకు ప్రతి ఒక్కరూ హాజరై స్వామి వారి కృపకు ప్రార్థులు కాగలరని చింతగుట్ట ఆలయ ధర్మ కర్త బెజుగాం నర్మదా - రవీంద్ర ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఈ నెల 20, 21,22వ తేదీలలో సిద్దిపేట జిల్లా లోని తిమ్మాయి పల్లి,కోనాయిపల్లి, బందరం గ్రామాల శివారులోని 74 అడుగుల గరుడ ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్తలు బెజగాం భాగ్యమ్మ-వీర మల్లయ్య, నర్మద-రవీంద్ర ప్రసాద్ లు వెల్లడించారు. ఈ మేరకు 20వ తేదీ మంగళవారం రోజున గణపతి పూజ, గ్రామ ప్రదక్షిణ, పుణ్యవచనం, ధ్వజరోహనం నంది ముఖం, యాగశాల ప్రవేశ, కాలధవానం, అగ్ని ప్రతిష్టా సమస్త మండల స్థాపన, తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారని, బుధవారం రోజున గణపతి, పూజా స్థాపిత దేవత, షోడో ఉపచార పూజ, ధాన్యాధ వాసం, ఆవాహిత దేవత హవనం, హారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు, గురువారం రోజున స్థాపిత దేవత పూజనం హవనం, గరుతన్యాస పూర్వక యంత్ర ప్రతిష్టా విగ్రహా ప్రతిష్టా, బలి, పూర్ణహుతి, మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి చెందిందని ప్రతి ఆలయంకు క్షేత్రపాలకుడు ఉన్నట్లు గానే ఇట్టి ఆలయానికి 18 అడుగుల నాగు పాము నాగదేవత క్షేత్ర పాలకురాలిగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఆలయం నిర్మాణంకు సహకరించిన ప్రతి ఒక్క దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



# మద్యానికి బానిసై యువకుడు మృతి...?

## భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు: ఎస్ఐ ఎస్.కె హమీద్...!!



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

ఆదివారం రోజున ఉదయం 08:00 గంటలకు బోనకొల్లూర్ కు చెందిన బైర మహేష్, తండ్రి అంజయ్య, వయస్సు (33) సంవత్సరాలు, కులం: కురుమ, కూలీ పని, అనునతడు... మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా డబ్బులు ఖర్చు చేసేవాడు. తేదీ 18-05-2025 రోజులు ఉదయం 8 గంటలకు పనికి వెళు తున్నాను అని చెప్పి... ఇంట్లో నుండి వెళ్ళినాడు. సోమవారం రోజున ఉదయం 09:00 గంటలకు కొడవటూరు బచ్చన్నపేట మధ్య చింతకుంట కట్ట వద్ద మృతుడి శవం ఉన్నదని సమాచారం రాగా, ఫిర్యాది వారి బంధువులు సమీప వ్యవసాయ వద్ద ఉన్న రైతులు కలిసి వెళ్లి చూసేసరికి మృతుడు ఎడమవైపు పడుకొని డిహైడ్రేట్ అయి చనిపోయి ఉన్నాడు అని తెలిసినది. తన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఎస్.కె హమీద్ తెలిపారు. మృతుడికి ఒక భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# అగని ఇసుక దందా...



**నంగునూరు, అక్షిత ప్రతినిది:**

బస్వాపూర్ గ్రామానికి చెందిన పొన్నాల ఎల్లయ్య తండ్రి నరసయ్య, చామంతుల బాలరాజు తండ్రి లక్ష్మయ్య ఇద్దరు వ్యక్తులు యొక్క రెండు ట్రాక్టర్లలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు ఎలాంటి వే బిల్స్ లేకుండా బస్వాపూర్ వాగు నుండి అక్రమంగా ఇసుకను సిద్ధన్నపేట వైపు తరలిస్తుండగా సిద్దన్నపేట బస్టాండ్ వద్ద సోమవారం ఉదయం 11:00 సమయంలో రాజగోపాల్పేట పోలీసులు పట్టుకొని పేపర్లు అడిగి ఎలాంటి పర్మిషన్ పేపర్లు లేనందున పిఎస్ కు తరలించి తగు చర్య నిమిత్తం తాశీల్దార్ నంగునూరు కు రాయనైనది. అని రాజగోపాల్పేట్ ఎస్ ఐ యం డి అసిఫ్ మరియు ప్రోహిబిషనరీ ఎస్ఐ బి. సౌజన్య తెలిపినారు.

# కె.లావణ్యకు కెమిస్ట్రీలో పీ.హెచ్.డి

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని లావణ్య కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. బయోమాక్రోమోలిక్యూల్స్ తో కూమరిన్ అనలాగ్ లను బంధించడం, వాటి యాంటీ ఆక్సిడెంట్ అధ్యయనాలపై, బయోఫిజికల్ అంతర్దృష్టులపై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బిజయ కేతన్ సాహూ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ లావణ్య పరిశోధనకు మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు మరింత మద్దతు ఇచ్చాయని, ఆయా విధానాలపై లోతైన అంతర్దృష్టులను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అధ్యయనం నూతన కూమరిన్ ఆధారిత ఔషధ రూపకల్పనకు, లక్ష్య ఔషధ పంపిణీ వ్యవస్థలు, జీవశాస్త్రపరంగా చురుకైన హైబ్రిడ్ సమ్మేళనాలలో సంభావ్య అనువర్తనాలతో ఒక ఆశాజనకమైన పునాదిని వేస్తుందన్నారు.డాక్టర్ లావణ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠతను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ఈ పరిశోధన వెల్లడిస్తోందన్నారు.



# ట్రాక్టర్ బోల్తా మైనర్ మృతి..

**నంగునూర్ ,అక్షిత ప్రతినిధి:**

పాలమాకుల గ్రామానికి చెందిన సంపంగి రాఘవేంద్ర, తండ్రి మల్లేష్, వయసు 17 సంవత్సరాలు, కులం వడ్డెర అను అతను 18తేదీన సాయంత్రం 7:00 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన సుంచు బిక్షపతి యొక్క ట్రాక్టర్ నెంబర్ టి యస్ 36 టీ ఏ 2276 గల వెహికల్ ని నడుపుతూ పాలమాకుల నుండి హుస్నాబాద్ వైపు వెళుతుండగా గ్రామంలోని రంజాన్ చికెన్ సెంటర్ ముందుగా ఎన్ ఏచ్ 765 డి జి రోడ్డుపై డివైడర్ను బలంగా ఢీకొనగా డ్రైవర్ సంపంగి రాఘవేంద్ర ప్రమాద వశత్తు ట్రాక్టర్ కింద పడడంతో అతనిపై నుండి అదే ట్రాక్టర్ వెళ్ళగా బలమైన రక్త గాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ పరిశీలించి నిన్న సాయంత్రం 7:58 నిమిషాలకు మరణించినాడని తెలిపినారు. డ్రైవర్ రాఘవేంద్ర మైనర్ అని తెలిసి కూడా ట్రాక్టర్ ఓనర్ సుంచు బిక్షపతి అతనికి బండి నడపడానికి ఇచ్చినాడని అని అతని తండ్రి సంపంగి మల్లేష్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినరాని అని ప్రోహిబిషనరి ఎస్సై బి. సౌజన్య తెలిపారు.



# కాంగ్రెస్ నాయకుడి భోజన హోటల్...! ప్రారంభించిన జంగిటి విద్యనాథ్...!!

జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో నూతన సెంట్రల్ బ్యాంక్ దగ్గర, ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూం పక్కన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షుడు దాచేపల్లి రాజయ్య ఏర్పాటుచేసిన... నూతన భోజనం హోటల్ ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు జంగిటి విద్యనాథ్... కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వయం ఉపాధితో కష్టపడి వ్యాపార రంగాలలో రాణించి... ఉన్నత శిఖరాలను అధిరోహించాలని... ఆకాంక్షించారు. హోటల్ కు వచ్చిన కస్టమర్లకు నాణ్యమైన భోజనాని అందించి... కస్టమర్ల మన్నన పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, బాలకిషన్ గౌడ్ ,గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్, దిడిగా రమేష్, భాస్కర్ సిద్ధులు, కర్ణాకర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ పౌర సేవలు,ఫోటోలు,సంతకాలకే పరితం ఐతున్నాయా? ఎన్ని ఫిర్యాదులు చేసిన చెత్త బుట్ట పాలేనా

### అవుననే చెబుతున్నారు సేవలు అందక పన్నులు చెల్లిస్తున్న వరంగల్ నగర బాధితుల

### అధికారులు,ప్రజా ప్రతినిధులు కార్యాలయాలు,ఇండ్లు దాటరు క్షేత్ర సిబ్బంది అప్లోడ్ చేసే ఫోటోతో కార్యం గట్టెక్కిస్తున్న ఉన్నతాధికారులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా అధికారుల నిర్లక్ష్య ధోరణి క్షేత్రస్థాయితో పర్యవేక్షణ లోపం కారణంగా నగర ప్రజల మౌలిక సదుపాయాలు అందరాని ద్రాక్షగా మారినాయి. కార్యాలయాలకు సుఖ జీవనానికి అలవాటు పడిన అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేసే విధానం పర్యవేక్షణ లోపం కారణంగా నగర పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ప్రజా ఫిర్యాదులు స్వీకరించే క్రమంలో ఆయా సెక్షన్లకు సంబంధించిన అధికారులు నీటి సరఫరా, వీధి దీపాలు, దోమల మందు, కుక్కలు బెడద, పారిశుధ్య నిర్వహణ,రోడ్లు,డ్రైనేజీలు,టౌన్ ప్లానింగ్, ట్యాక్సేశన్, ఆరోగ్య విభాగం,ఫుడ్ సేఫ్టీ,మలేరియా,జనన మరణాలు,మెప్మ, వంటి వివిధ రకాల సేవలు ప్రజలకు అందించవలసిన బల్దియా సిబ్బంది తమకేమీ పట్టదన్నట్లు కార్యాలయాలు దాటకుండా కేవలం పొరుగు సేవలు చేస్తున్నటువంటి సిబ్బంది చేత తూతూ మంత్రంగా సెల్ఫోన్ ద్వారా సమాచారం అందిస్తూ కేవలం ఫోటోలు పెట్టడం ఆ ఫోటోలకు పై అధికారులకు అప్లోడ్ చేయడం తెలిసి తెలియని సమాచారంతో సేవలతో ప్రజా సేవలు ఫోటోలతోనే తృప్తిపడేలా పై అధికారులను ఒప్పిస్తున్నారు ఇటీవల నగరంలో బల్దియా చేస్తున్నటువంటి సేవలు నామమాత్రంగా ఇటు కార్పొరేటర్లు ఉన్నత స్థాయి అధికారులు కొంతమంది మాత్రమే క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ నగరంలోని డివిజన్లో అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తూ సిబ్బందితో జవాబుదారీతనంగా ప్రజలకు సేవలు చేసే క్రమం కొనసాగిస్తున్నారు.అధిక శాతం అధికారులు ప్రజలచే ఎందుకు పడ్డ ప్రతినిధులు ఇంటికి వారి పేర్లను విలాసానికే పరిమితమై తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలను తాము చేస్తున్నటువంటి సేవలు సరిగ్గా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల దేశాయిపేట 12వ డివిజన్లో మంచి నీరు వచ్చే పైప్ లైన్ లీకులు మరమ్మత్తులు చేసే సిబ్బంది తప్పుడు సమాచారంతో అరాకొరగా వస్తున్న నీటి పైపులైను పూర్తిగా డమ్మీ చేసి వాడలో ఉన్న ప్రజలందరికీ దాదాపు ఐదారు కుటుంబాల వారికి నీళ్లు రాకుండా చేసినారు. ఈ విషయమై సంబంధిత సిబ్బందికి సమాచారం అందించిన మేము చేసేది చేశాము మీరు డబ్బులు ఇచ్చి పనులు చేయించుకోండి అని సమాధానం చెబుతున్న నీటి సరఫరా సిబ్బంది పనిచేసిన వారిలో పొరుగు సేవల నుండి చేసినటువంటి సిబ్బంది జవాబుదారీతనం లేకుండా వ్యవహరించారు. ప్రజా ప్రతినిధులు సైతం వారు చేసిన తప్పును వారించకుండా అధికారులు సైతం వారిపై చర్యలు తీసుకొని బాధితుల పక్షాన నిలబడకుండా మేము అలాగే వ్యవహరిస్తాము ఏం చేస్తారో చేసుకోండి అనే విధంగా ప్రజలపై ఆర్థిక భారం మోపుతూ సేవల్లో సమస్యలు సృష్టిస్తున్నారు. ఈ సమస్యలన్నిటి పైన బల్లి ఆకు కమిషనర్ గా ఉన్నటువంటి ఐఏఎస్ అధికారి, నగర మేయర్ స్థానిక శాసన సభ్యురాలు రాష్ట్ర మంత్రివర్యులు స్థానిక పాలకులు తక్షణమే స్పందించి జరిగిన నష్టం పట్ల బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేసే వరకు తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు వదిలిపెట్టేది లేదని ప్రజా సంఘాలను కలుపుకొని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్థానికులు వాపోతున్నారు.






# నిస్వార్థ రాజకీయాలకు చుక్కాని సుందరయ్య

### తన జీవితమంతా పోరాటమే

### సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

### శోభనద్రిపురంలో సుందరయ్య వర్ధంతి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**





భారత రాజకీయాలకు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయాకమని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా శోభనాద్రిపురం గ్రామంలో నాయకులతో కలసి సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజలకు అంకితమిచ్చిన మచ్చ లేని కమ్యూనిస్టు నాయకుడు సుందరయ్య అన్నారు.చిన్న తనంలోనే స్వతంత్రోద్యమంలో పనిచేసి తెలంగాణా రైతంగ పోరాటానికి నాయకత్వం వహించి దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించాడన్నారు. ఉత్తమ పార్లమెంటీరియన్ గా దేశంలో కీలకమైన చట్టాలు చేయడంలో సుందరయ్య పాత్ర కీలకమైనదని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సంఘం ఏర్పాటు చేసి కూలీ పెంచాలని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని పోరాడు. పేరులో కులం తోకని కత్తిరించుకొని కుల అసమానతలకు వ్యతిరేకంగా కింది వర్గాల ప్రజల్ని చైతన్యం చేశాడన్నారు. పేదల పక్షాన పోరాడటమే సుందరయ్యకు మనమిచ్చే ఘన నివాళిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,మాజీ ఉప సర్పంచ్ ఎండీ రషీద్, బోడిగే రజిత,శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి, కొమ్ము అంజయ్య, ఎర్ర సాయులు, బోడిగే సుదర్శన్,లతీఫ్, భీంపాక ప్రశాంత్,జంగిలి కుమార్, ఇర్వి రవిజ్యోతి, ఎర్ర చైతన్య,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి...

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించడమైనది. వివిధ సమస్యల పై అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి వారి సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు. జిల్లా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పరిష్కరించలేని దరఖాస్తులను అందుకు కారణాలను దరఖాస్తుదారునికి తెలియపం చాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారుల సూచించారు. ప్రజావాణి లో వివిధ శాఖల వారీగా 128 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 54, పిడి హౌసింగ్ మున్సిపాలిటీ-7, దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు ఆసంబంధించిన 46దరకాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, త్రాగునీటి సమస్య తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డి సి ఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో ఎన్నిసార్లు దరఖాస్తు చేసిన సమస్యలు పరిష్కారం కావడం లేదు బాదితుల గగ్గోలు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గానీ జిల్లా కలెక్టర్ ద్వారా సమస్యల పరిష్కారం కోసం ఇస్తున్న ఫిర్యాదులు గాని ఎన్నిసార్లు ఇచ్చిన పరిష్కారం కావడం లేదని సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయని బాధితులు వాపోతున్నారు. ఒకే సమస్యను అనేకసార్లు ఇస్తున్న పరిష్కారం కావడం లేదని నగరంలోని మంచినీటి ఎద్దడి,నీళ్ళ లీకులు అరికట్టడం,నళ్ళలు తొలిగించి ఆర్థికంగా నష్ట పరుస్తున్న సిబ్బంది, చాలా దిక్కులో ఉన్నదని పారిశుధ్య నిర్వహణ మంచినీటి లీకులు, వీధి దీపాలు కుక్కల బెడద,దోమల నివారణ, సంబంధించి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు చేయడానికి వచ్చిన బాధితులు పేర్కొంటున్నారు. దీనిని అధికారులు ప్రజా ఫిర్యాదుల విభాగం వరకే పరిమితం చేస్తున్నారని క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని బాధితులు పేర్కొంటున్నారు దీనిపైన ఉన్నతాధికారులు స్పందించి సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయి పర్యటన చేయాలని బాధితులు వాపోతున్నారు.

# సబ్ స్టేషన్‌లో పేలిన ట్రాన్స్‌ఫార్మర్

## కాలిపోయిన ఫ్యాన్లు,టీవీలు, స్విచ్ బోర్డులు, హౌస్ వైరింగ్


## అధికారుల నిర్లక్ష్యం, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

## సిపిఐఎం రాష్ట్ర నేత ముది రెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మండల కేంద్రమైన మాడ్గులపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో సోమవారం ఉదయం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయి పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల ఇండ్లలో ఉన్న స్థానిక ప్రజలు భయభ్రాంతులకుగురయ్యారు. ఈ ప్రమాదంలో ఇళ్లలోని విద్యుత్ ఫ్యాన్లు, టీవీలు, స్విచ్ బోర్డులు, హౌస్ వైర్లు పూర్తిగా కాలిపోయి తీవ్ర ఆస్తినష్టం సంబవించింది.గత నాలుగు, ఐదు ఏళ్ల నుండి వేసవిలో ఓవర్ లోడ్ కారణంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు కాలపోయి భారీ శబ్దాలు రావడంటో చుట్టు పక్కల నివాసం ఉంటున్న ప్రజలు భయాందోళనలకు గురవుతు సంబంధిత విద్యుత్ అధికారు ల దృష్టికి తీసుకోని వెళ్ళినప్పటికిసమస్యనుపరిష్కరించా ల్సిన విద్యుత్ అధికారుల పూర్తి నిర్లక్ష్యంతోనే ఇలాంటి ప్రమాదం జరిగి ఇళ్లలోని విద్యుత్ సామాగ్రి కాలి ఆస్తినష్టం జరుగుతోందని సంఘటన స్థలాన్ని పరిశీలించడానికి వచ్చిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లగొండ జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ముందు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్గులపల్లి మండల కేంద్రం లోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ట్రాన్స్ ఫార్మర్ పేలి పెద్దశబ్దం రావడంతో సమీపంలోని ఇళ్లల్లో విద్యుత్ సామాగ్రి పూర్తిగా కాలిపోయి, నష్ట పోయిన ఇండ్లను సందర్శించి జరిగిన నష్టాన్ని విద్యుత్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగిందని అయన తెలిపారు. ఈ ప్రమాదంలో కట్టా రవీందర్ రెడ్డి ఇంట్లో ఫ్యాను,స్విచ్ బోర్డులు పూర్తిగా కాలిపోగా, కట్టా





వెంకట్ రెడ్డి ఇంట్లో స్విచ్ బోర్డుతో పాటు విద్యుత్ వైరు మొత్తం కాలి బూడిద అయిపోయిందన్నారు.
అదేవిధంగా పుల్లెంల వెంకన్న, దర్శనం లక్ష్మయ్య, ఇండ్లలోని టీవీలు పూర్తిగా కాలిపోగా మల్లెపల్లి నరసింహ, దుబ్బాక వెంకన్న, తండు తిరుపతయ్య, టివి లతో పాటు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఇంట్లో రూ. 90,000 టీవీ పూర్తిగా కాలిపోవడం జరిగిందన్నారు. దీనికి పూర్తి బాధ్యత విద్యుత్ అధికారులదేనని వెంటనే జరిగిన నష్టాన్ని అంచనావేసి నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, రైతుసంఘం మండల కార్యదర్శి దేవిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు లెనిన్ రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షలు పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షల సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, ఇంటర్మీడియట్ హైయర్ ఎడ్యుకేషన్ అధికారి,జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ శ్రీధర్ సుమన్ పాల్గొని మే 22 నుండి 28 వరకు నిర్వహించబోయే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు, జూన్ 3 నుండి 13 వరకు నిర్వహించే పదవతరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంబందింత అధికారులతో పరీక్షల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సప్లమెంటరీ పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షాల సమయానికి ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ మ్యాప్ ద్వారా నడిపించే చర్యలు తీసుకోవాలని, ఉదయం, మధ్యాహ్నం రెండు సమయాల్లో పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు వడదెబ్బకు గురి కాకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్ గాని ఇతర సాంకేతిక గాడ్జెట్ లను ఎవరు తీసుకురాకుండా చూసే బాధ్యత సిఎస్, డి ఓ.లదే బాధ్యతని అన్నారు.జిల్లాలోని పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్యం, విద్యుత్, ఆర్టీసీ, పోస్టల్ శాఖ అధికారుల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంటర్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16 పరీక్షా కేంద్రాల్లో జరుగనున్నాయని, ప్రథమ సంవత్సరం జనరల్ 2818, ఒకేషనల్ 317 మొత్తం 3135 విద్యార్థులు, ద్వితీయ సం. జనరల్ 1827, ఒకేషనల్ 238 మొత్తం 2065 మంది విద్యార్థులు పరీక్షలలో హాజరు కాగా జిల్లా వ్యాప్తంగా సప్లమెంటరీ పరీక్షలు మొత్తం 5200 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 16 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 16 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు.సీసీ కెమెరాల పర్యవేక్షణలో బోర్డు నుండి కమాండ్ కంట్రోల్ రూం ఆధ్వర్యంలో గట్టి నిఘా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ శ్రీధర్ సుమన్ తో పాటు డీఈసీ సభ్యులు మాధవరావు,విజయ నిర్మల, స్కూల్ ఎడ్యుకేషన్ డీఈఓ జ్ఞానేశ్వర్ వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శతఘటాభిషేకం



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో భాగంగా 2 వ రోజు సోమవారం వేద పండితులుఫణికుమారాచార్యులఆధ్వర్యంలో ఘనంగాశతఘటాభిషేకంనిర్వహించారు.శ్రీభక్తాంజనేయ స్వామి వారికి ప్రత్యేకము గా పంచామృత అభిషేకం తో పాటు హెూమం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో భాగంగా 3 వ రోజు మంగళవారం లక్ష మల్లె పుష్పార్చన ఈనెల 21 బుధవారం 4 వ రోజు లక్ష నాగవల్లి దళార్చన తమలపాకులతో ఈనెల 22 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతోఅర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమంనిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయకార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, అర్చకులు దరూరి రామానుజ చార్యులు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు భక్తులు వెంపటి సురేష్ పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తౌనుకునూరి వెంకటేశ్వర్లు, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, కొత్త రజిని, గుండా భవాని, నోముల పాల్గొన్నారు.

# మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నెంబర్ల వెయ్యాలి...!

## సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి...!!

## స్థానిక సంస్థల జనగామ జిల్లా కలెక్టర్ పింకేష కుమార్ కు వినతి పత్రం...!!!



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని... సోమవారం స్థానిక సంస్థల జనగామ జిల్లా కలెక్టర్ ఫింకేష్ కుమార్ కు... సిపిఎం జనగామ పట్టణ కమిటీ వినతి పత్రం అందజేశారు. అనంతరం జనగామ జిల్లా సిపిఎం కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ... 2012-2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ తాసిల్దార్ టోకెన్ సిక్స్ ఇచ్చిన లిస్టును మున్సిపల్ అధికారులకు ఇచ్చి సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఇండ్లు లేని వారందరికీ శామీర్పేట గ్రామ శివారులో 1144 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ వాటికి స్థలాలు చూపించలేదు. సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించి అధికారుల ద్వారా స్థలాలను లేఔట్ చేయించి... ప్రజలకు ఇప్పివ్వడం జరిగింది. ఆ స్థలంలో పేదలు తమకు కలిగేదాంట్లో ఒక్కొక్క రూము వేసుకున్నారు. కానీ వాటికి ఇంటి నెంబర్లు వేయమని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించాం... ఇప్పటికైనా స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ ఫింకేష్ కుమార్ మూడో విడత ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి మౌలిక వసతులు, మంచినీరు, కరెంటు, రోడ్లు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, భూక్య చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, మారపాక సుధాకర్ పాల్గొన్నారు.

# దత్రపు నరేష్ కుమార్‌కు దళిత రత్న అవార్డు...!

## జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామ నివాసి...!!

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రావ్ ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్: ఇటుక రాజు మాదిగ...!!!

జనగామ/ బచ్చన్నపేట/ పోచన్నపేట, అక్షిత ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును... ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్... 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా... జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన... న్యాయవాది కాంగ్రెస్ నాయకులు దత్రపు నరేష్ కుమార్ కు... సోమవారము హైదరాబాదులోని క్లాసిక్ గార్డెన్ లో... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ ల జయంతి ఉత్సవాల కమిటీ: రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు మాదిగ, కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం మాదిగ, మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలడుగు మేరీ మాదిగ... చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందచేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి ఈ అవార్డు అందజేస్తారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత నరేష్ కుమార్ మాట్లాడుతూ... భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి... నాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.




# సిపిఐ మండల కార్యదర్శి జిల్లా. యాదగిరి ఆధ్వర్యంలో తాహసీల్దార్ హేమలతకు సన్మానం

అక్షిత న్యూస్,వేములపల్లి:

వేములపల్లి మండల తహసీల్దార్ , జాయింట్ సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టిన బహునూతల హేమలతను సోమవారం సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ , జాయింట్ సబ్ రిజిస్టర్ హేమలతను శాలువాతో సత్కరించి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జడ భీమయ్య యాదవ్, బన్సా పరమేష్, పుట్టల కృష్ణ, మాతంగి సత్యం దాసరి లింగయ్య, జిల్లా ఆనందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాధానం తెలపాలి

## ప్రభుత్వ కార్యాలయాల భూములవివరాలురికార్డులలో నమోదు చేపించాలి.

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాధానం ఆర్జిదారులకి తెలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పై అధికారులు ఒక కార్యాచరణ రూపొందించుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలకి సంబందించిన భూముల వివరాలను రెవిన్యూ రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులకిసూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య లకి సంబంధించి 27 ధరఖాస్తులు జిల్లా సంక్షేమ అధికారికి 3 ధరఖాస్తులు,జిల్లా పౌర సరఫరాల అధికారికి 3 దరఖాస్తులు, మిగిలిన 30 అర్జీలు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 63 ధరఖాస్తులు వచ్చాయని ఆర్జిలను సంబంధిత అధికారులకి పరిష్కరించుట కొరకు పంపటం జరిగిందని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు,డి ఐ ఈ ఓ భాను నాయక్, డి ఈ ఓ ఆశోక్,డి యం హెచ్ ఓ కోటాచలం, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు శంకర్, దయానంద రాణి,శ్రీనివాస్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు సాయి గౌడ్, శ్రీలత రెడ్డి, వినోద్ కుమార్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నేడు రామన్నపేట మండలం తుమ్మలగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడుతుందని రామన్నపేట విద్యుత్ ఏఈ ఎం కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తుమ్మలగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ లో మారమ్మత్తుల కారణంగా తుమ్మలగూడెం, బోగారం, సిరిపురం గ్రామాలకు మరియు హెచ్పిసిఎల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అయన తెలిపారు.




# రేపటి ప్రజాప్రతినిధి... ఈ పట్టువదలని పట్టాభి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయల్లో మెరుపు వేగంతో వెలిగిపోతున్న ఒక యువ నాయకుడు.పట్టాభి తనదైన శైలిలో ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేస్తున్నాడు. తన అభిమాన నాయకుడు.రెండు తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితుడు హ్యాట్రిక్ ఎమ్మెల్యే అందరి అభిమాన నాయకుడు పిలిస్తే పలికే నాయకుడు మీకోసం నేను వున్నాను.అనే నాయకుడు సండ్ర వెంకట వీరయ్య అడుగు జాడల్లో అడుగులు వేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన కొద్దిపాటి కాలంలోనే తన అభిమాన శ్రేణిని నిర్మించుకోవడమేగాక ప్రత్యర్థి పార్టీ వాళ్లకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యే స్థాయిలో ప్రజల మద్దతును సంపాదించడమంటే సామాన్యమైన విషయం కాదు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి తనను కాపాడినది ప్రజల దీవెనలే అని పట్టాభి చెప్పడం మనసును తాకే మాట. "ఇంత మంది ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు, అభిమానిస్తున్నారు, ప్రేమిస్తున్నారు కాబట్టే నేను ఈ రోజు ఇలా ఉన్నాను అని ఆయన చెప్పిన మాటలు ఒక నాయకుడిలో ఉండాల్సిన వినమ్రతకు నిదర్శనం.తెలంగాణలో మే నెల వేడి ఎంత వున్నా ఖమ్మం జిల్లాలో మాత్రం పట్టాభి హాట్ టాపిక్ గా మారడం విశేషం. దేవరపల్లి నాగప్రసాద్ వారసుడిగా లింగాల గ్రామానికి చెందిన పట్టాభి ఇప్పుడే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన కొద్ది నెలలోనే ఆయనకు ప్రజల్లోని ఆదరణ చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. కల్లూరు మండలంలో చర్చలు ఒక్కటే ఈ యువకుడు రేపటి మనకు కాబోయే ప్రజా ప్రతినిధి నా !" అని. పట్టాభి యువతను చైతన్య పరుస్తున్నాడు. యువత రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉండాలో పట్టాభి ఒక ఉదాహరణ.మాటల కంటే చేతలే మిన్న అన్న తత్వాన్ని పాటిస్తూ నియోజకవర్గంలో తన సొంత



గుర్తింపును ఏర్పరచుకుంటున్నాడు. సత్తుపల్లి నియోజకవర్గంలో జలగం తుమ్మల సండ్ర వెంకట వీరయ్య పొంగులేటి వంటి బలమైన నాయకుల తర్వాత ఇలాంటి క్రేజ్ సంపాదించే అవకాశం ఉన్నవారిలో పట్టాభి పేరు ముందుంటుందని స్థానికులు భావిస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలపై అవగాహనతో ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్న యువ నాయకుడు పట్టాభి. తనకంటూ కేడర్ నిర్మించుకోవడంలో పట్టాభి చూపిస్తున్న చాతుర్యం సోషల్ మీడియా నుండి ప్రజా సమావేశాల వరకు ప్రతి స్థాయిలో తన ప్రభావాన్ని చాటుకుంటూ వెళ్తున్న తీరు ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది. ప్రజాబంధువు సండ్ర వెంకట వీరయ్య వలే ఆయన ఆలోచనలకు అనుగుణంగా పాలకులతో గళమెత్తి మాట్లాడే ధైర్యం అధికారులను ఒత్తిడిపెట్టి సమస్య పరిష్కరించే శ్రమ అణకువ వినయం ప్రజల పట్ల నిజమైన ప్రేమ అన్నీ పట్టాభిలో ఉన్నాయి.ఎప్పుడు ప్రజల మధ్యే ఉండాలి అన్నది పట్టాభి లక్ష్యం ప్రజలకు సేవ చేయటమే తన పరమావధి అని మాటల్లో స్పష్టంగా తెలుస్తోంది. అధికారాల్లో లేకున్నా అధికారినే మించి పని చేయగల సత్తా పట్టాభిలో ఉంది. లింగాల గ్రామం నుంచి ప్రారంభమైన ఈ ప్రజా ప్రస్థానం ఇప్పుడు ఖమ్మం జిల్లా దాటిపోయి ఓ నవ శకానికి బీజం వేసింది.పట్టాభి అనేవాడు ఒక వ్యక్తి కాదు. ప్రజాసేవకు పట్టు వదలని విక్రమార్కుడు. అతని సంకల్పం ప్రజల కోసం. అతని గమ్యం అభివృద్ధి కోసం తన ప్రజల బాగు కోసమే తన ప్రతి అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాడు.ప్రస్తుత రాజకీయాల్లో ఒక యువనేత ఎలా ఉండాలో ఆయనను చూసి నేర్చుకోవాలి. రాజకీయాల్లోకి వచ్చేవారు పదవి కోసం కాదు బాధ్యత కోసం రావాలి అన్న మాటలు పట్టాభిని చూస్తే నిజమవుతున్నాయని చెప్పగలం.ముందు కాలంలో మరింత ప్రజాసేవలో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి తన నాయకత్వాన్ని చాటే నాయకుడిగా పట్టాభి ఎదుగుతాడన్న నమ్మకం ప్రజల్లో ఉంది. ట్రబుల్ షూటర్ యువత అండ దండలతో ఆర్ నూరు అయినా రాజకీయాల్లో 'కే'క పుట్టిస్తున్నా పట్టాభి ఖమ్మం జిల్లాకు ఓ కొత్త నాయకుడి రూపంలో వెలుగొందుతూ రేపటి ప్రజాప్రతినిధిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాడనే ఆశాభావం ప్రతి చర్చలో వినిపిస్తున్నది.ఇది ప్రారంభం మాత్రమే ప్రజల ఆశీస్సులు ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో ఎన్ని ఆటు పోట్లు అడ్డొచ్చిన ఈ పట్టాభి దూసుకుపోతాడు అనుటలో సందేహం లేదు.

# మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభను జయప్రదం చేయండి

ఖమ్మం/అక్షిత బ్యూరో :

తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభ ఈనెల 22వ తేదీన ఖమ్మం నగరంలోని టి టి డి సి హవేలీ రెస్టారెంట్ ఎదురుగా వైరా రోడ్ నందుగల హాల్లో జరగనుందని ఈ సభను విజయవంతం చేయాలని సంఘ జిల్లా గౌరవ అధ్యక్షుడు హసన్ జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దీన్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జానీ మియా పిలుపునిచ్చారు. ఆదివారం సంఘ కార్యాలయంలో సంఘం 11వ మహాసభ పై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సభకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సంఘ రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఆశ, చాంద్ పాషా మహమ్మద్ ఖాసిం అమీర్ శ్రీరామ్ గిరి జానీ అఫ్జల్ ఇషాక్ మన్సూర్ అలీ మదర్ సాహెబ్ నజీర్ హుస్సేన్ మియా నాగుల్ మీరా సుల్తాన్ బాబా ఇమామ్ మౌలానా ఖాన్ రహీం హమీద్ అలీ పాల్గొన్నారు.

# చెత్త తొలగింపు షురూ

మిర్యాలగూడ, మే 19 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణం నడిబొడ్డున ఉన్న హనుమాన్ పేట నుండి చిన్న చెరువు వరకు ఉన్న పెద్ద మురుగు కాలువలో జెసిబితో పేరుకుపోయిన మురుగు తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు సోమవారం చేపట్టారు. చిన్న చెరువు వరకు ఉన్న పెద్ద మురుగు కాల్వను గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మసిపూసి మారేడు కాయ చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అవినీతి వృక్షాలు పెద్ద మురుగు కాలువలో పెరిగాయని, బాదం చెట్టు లాంటి వృక్షాలు కాయలు కాసేస్థితికి చేరుకున్నాయని అంటే ఏ విధంగా అవినీతి జరిగిందో పచ్చని వృక్షాలే సాక్ష్యమంటున్నారు కాంగ్రెస్ నేతలు. మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సూచనలతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పది సంవత్సరాలుగా పేరుకుపోయిన భారీ వృక్షాలను, సిల్టును రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవినీతి సిల్ట్ ని శరవేగంతో తొలగించడం జరుగుతుందనీవారన్నారు. మురుగు



తొలగించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరు శరత్, 17వ వార్డు కాంగ్రెస్ నాయకుడు గుడిపాటి కృష్ణ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు వీరనారీమణుల ఫిర్యాదు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ కు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రఘునాథపాలెం పువ్వాడ ఉదయ నగర్ కాలనీకు సంబంధించిన పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో జరిగిన అక్రమాలు అదేవిధంగా భూకబ్జాల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో ప్రభుత్వ భూముల కేటాయింపులో అనేక అవకతవకలు జరిగాయని అనర్హులకే ఇళ్ల స్థలాలు లభించాయని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ ఆమె భర్త బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రవి కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిద్దయ్య లు గ్రామ కార్యదర్శి తో కలిసి చేసిన అవినీతి పై అనేక ఫిర్యాదులు చేశామని జిల్లా కలెక్టర్ కు సమర్పించిన ఫిర్యాదు పత్రంలో ఆరోపించారు. అసైన్ భూములలో కూడా అన్యాక్రాంతానికి దిగిన వీరిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఉదయ్ నగర్ కాలనీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరుతో కమ్యూనిటీ హాలు ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీ ప్రభుత్వ స్థలాల లో బోర్డు లు ఏర్పాటు చేయాలని కోరారు. సమితి జిల్లా ఉపాధ్యక్షులు విజయ నాయకులు త్రివేణి జ్యోతి లలిత లక్ష్మి శారద సరోజిని సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-అధికారులు నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షణ చేయాలి**

**-కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం/అక్షిత బ్యూరో :

పైలెట్ గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఇండ్ల లబ్ధిదారులతో నిర్మాణంలో సాదకబాదకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలి ఇసుక మట్టి అందుతుందా అడిగి తెలుసుకున్నారు. సిమెంట్ స్టీల్ తదితర సామాగ్రి గ్రూప్ గా ఏర్పడి, ఒకేచోట కొంటె తక్కువ ధరకు దొరుకుతుందని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 20 మండలాల నుండి ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. పైలట్ గ్రామాల్లో 875 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు. మంజూరు ఇండ్లలో 568 ఇండ్లు పునాదుల స్థాయి 442 బేస్మెంట్ పూర్తి 70 ఇండ్లు రూఫ్ స్థాయి 5 స్లాబ్ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. 420 మందికి చెల్లింపులు చేసినట్లు కలెక్టర్ అన్నారు. పునాది పూర్తయిన తర్వాత రూ. లక్ష గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1.25 లక్షలు స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత రూ. లక్ష లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తామని కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా డబ్బు ఇప్పించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. చిన్నగోపతి గ్రామంలో 52 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 43 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిపారు. 5 ఇండ్లు రూఫ్ స్థాయి 10 ఇండ్లు లేంటల్ స్థాయి మిగతావి బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయన్నారు. అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్ డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు ఇంచార్జ్ తహసీల్దార్ రాము హౌజింగ్ డిఇ పి సాయిరాం రెడ్డి ఏఇ ఉమామహేశ్వరరావు చిన్నగోపతి జ్యోతి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో సైబర్ నేరస్థుడి అరెస్టు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఆన్ లైన్ బెట్టింగ్ కి అలవాటు పడి ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి వద్ద కేర్ టేకర్ గా ఉద్యోగంలో చేరి అతనికే తెలియకుండా అతని అకౌంట్ నుండి సుమారు 11.49 లక్షలు బెట్టింగ్ కు పాల్పడిన వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలిసులు అరెస్టు చేసినట్లు సిపి సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం జిల్లాలోని మధిర మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన 20 సంరాల గుండా వెంకటేశ్వరరెడ్డి అనే యువకుడు ఖమ్మంలోని ఖమ్మం హొమ్ కేర్ సర్వీస్ లో కేర్ టేకర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి గత నాలుగైదు సం. నుండి ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడేవాడు. ఇందులో భాగంగా గత మార్చిలో ఇతను ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన గాదె కేశవరావు దగ్గర కేర్ టేకర్ గా ఉద్యగంలో చేరాడు. నేరస్థుడు అయిన వెంకటేశ్వర్ రెడ్డి ఆన్ లైన్ బెట్టింగ్ కి వ్యసనపరుడై అతని యజమాని దగ్గర కేర్ టేకర్ గా ఉంటూనే అతనికి తెలియకుండా అతని ఫొన్ లోని గూగుల్ ఫే ద్వారా బెట్టింగ్ ఆప్ లలోకి డబ్బులు డిపాజిట్ చేసి బెట్టింగ్ కు పాల్పడేవాడు. ఈ విధంగా మార్చిలో సుమారు రెండువారాలు వరుసగా సుమారు 11.49 లక్షల డిపాజిట్ చేసి ఆన్లైన్ బెట్టింగ్ ఆడాడు. ఎవరికి అనుమానం రాకుండా గూగుల్ ఫే హిస్టరిని మరియు జి మెయిల్ హిస్టరిని డెలీట్ చేశాడు. సదరు యజమాని కేశవరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా సదరు నేరస్థుడుని గుర్తించి విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకొన్నాడు. నిందితుడుని ఖమ్మం సైబర్ క్రైం కోర్ట్ లో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ని ఎస్సైలు రంజిత్ కుమార్ విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలిసు స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి అభినందించారు.

